# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

ఆదివారం
హైదరాబాద్
02.03.2025

సంపుటి : 15 సంచిక: 173
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## 46 మంది సేఫ్

ఉత్తరాఖండ్: మంచు చరియలు విరిగిపడిన ఘటనలో నలుగురు కార్మికులు మృతి చెందినట్లు భారత సైన్యం శనివారం ప్రకటించింది. రెండో రోజు సహాయక చర్యల్లో 17 మందిని రక్షించినట్లు.. మిగిలిన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఛమోలి జిల్లాలో శుక్రవారం వేకువజామున బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ క్యాంప్ వద్ద భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 55 మంది బీఆర్‌వో కార్మికులు చిక్కుకుపోగా.. భారత సైన్యం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. మంచు వర్షంతో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే నిన్న 33 మందిని.. శనివారం మరో 17 మందిని భారత సైన్యం రక్షించింది.

# కఠిన చర్యలతోనే అక్రమాలకు అడ్డుకట్ట

## అక్రమ తవ్వకాలు, సరఫరాపై ఉక్కుపాదం మోపాలి

- అప్పుడే ప్రభుత్వానికి ఆదాయం పెంచగలం
- హైదరాబాద్‌కు మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి
- పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి టెండర్లు వేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**చట్టం -, హైదరాబాద్:** ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని అభిప్రాయపడ్డారు. గనుల శాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు.

**వాటి వసూళ్లపైనా..**

హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



# ఉమెన్స్ డే రోజు కొత్త స్కీమ్

- ఇందిరా మహిళా శక్తి పాలసీని రిలీజ్ చేయనున్న సీఎం
- సోలార్ విద్యుత్ ప్లాంట్లు, వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ
- వెల్లడించిన మంత్రి సీతక్క

**చట్టం -, హైదరాబాద్:** మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవశాత్తూ మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతానికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.



# కేసీఆర్, రేవంత్ ఓల్డ్ ఫ్రెండ్స్

- వారం రోజులుగా నాపై రేవంత్ తప్పడు ఆరోపణలు

**చట్టం హైదరాబాద్:** ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో దానిని కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు పది లక్షల కోట్లు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటామని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు, నిధుల కేటాయింపును అడ్డుకుంటున్నానని తనపైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోందని, అభయహస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డివి గాలి మాటలు..**

కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని దుయ్యబట్టారు. అనేక రకాల హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీల అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. గతేడాది డిసెంబర్‌లోపు ఇస్తామన్న 2 లక్షల ఉద్యోగాలు ఏవి?. ఇళ్లు లేని వారందరికీ రూ.5 లక్షలు, ఇంటి స్థలం ఇస్తామన్నారు.. ఏమైంది?'' అంటూ కిషన్‌రెడ్డి నిలదీశారు. 'బాధ్యతలు, హామీలను విస్మరించి సీఎం గాలి మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ గెలిపించి మోసపోయామని ప్రజలు అనుకుంటున్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి నాపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలే సీఎం అసహనానికి కారణం. రేవంత్‌రెడ్డి తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నాం. నేను బెదిరింపు రాజకీయాలు చేస్తున్నానన్నది అవాస్తవం. సీఎం రేవంత్ దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు' అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

# తెలంగాణ ఈజ్ డెఫినెట్లీ రైజింగ్!

- అప్పులు, ఆత్మహత్యలు, క్రైమ్ రేట్‌లో రైజింగ్
- రేవంత్ రెడ్డి ఒకే ఒక్క ఏడాది లక్షా 50 వేల కోట్ల అప్పు చేసిండు
- కొత్త పథకం ప్రారంభించావా..? రేషన్ కార్డులు, తులం బంగారం, పెన్షన్లు, రుణమాఫీ చేశావా?
- మరి ఎందుకు అప్పు అవుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి?
- కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి
- నీళ్లేమో పాతాళానికి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయ్
- 70 వేల కోట్లను ఢిల్లీ పెద్దలకు పంపి కుర్చీ కాపాడుకోవాలనే తాపత్రయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**చట్టం, హైదరాబాద్:** తెలంగాణ ఈజ్ రైజింగ్ అని సీఎం రేవంత్ రెడ్డి మొత్తుకుంటుండు.. యస్ తెలంగాణ ఈజ్ డెఫినెట్లీ రైజింగ్.. అప్పులు, ఆత్మహత్యలు, క్రైమ్ రేట్‌లో రైజింగ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఈజ్ డెఫినెట్లీ రైజింగ్.. ఎందులో అంటే.. క్రైమ్ రేటులో.. ఈ ఏడాది కాలంలోనే 23 శాతం నేరాలు పెరిగాయి. అప్పుల్లో కూడా తెలంగాణ పెరిగింది. కేసీఆర్ పాలనలో ఏడాదికి 40 వేల కోట్ల అప్పులు చేస్తే.. రేవంత్ రెడ్డి ఒకే ఒక్క ఏడాది.. లక్షా 50 వేల కోట్ల అప్పు చేశారు. ఈ మాట వాస్తవం కాదా..? మరి ఏదైనా కొత్త పథకం ప్రారంభించావా..? రేషన్ కార్డులు, తులం బంగారం, పెన్షన్లు ఇచ్చావా..? రుణమాఫీ చేశావా..? మరి ఎందుకు అప్పు అవుతుంది అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ అప్పు చేసి భవిష్యత్ మీద పెట్టుబడి పెట్టిండు. మరి నువ్వు ఎక్కడికి పంపుతున్నవ్.. ఒక్కటి చక్కగా చేస్తలేవు. ఆత్మహత్యల్లో కూడా తెలంగాణ రైజింగ్. 450 రోజుల్లో 450 మంది రైతులు చనిపోయారు. ఆటో డ్రైవర్లు, నేత కార్మికులు, గురుకుల విద్యార్థుల ఆత్మహత్యల్లో తెలంగాణ రైజింగ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక్క దాంట్లో మాత్రం తెలంగాణ డౌన్ అయింది. అదేంటంటే రియల్ ఎస్టేట్. హైడ్రా పెట్టిందే నా కోసమట. 15 నెలల తర్వాత కూడా కేసీఆర్‌ను తిట్టుకుంటూ బతుకుతావా..? రేవంత్ రెడ్డి. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోయింది.. అధికారంలోకి వచ్చాక ఆలోచన లేకుండా స్టార్ట్ చేశారు. ఇంజినీర్లను తెలుసుకోకుండా కమీషన్ల కోసంని పనిని ప్రారంభించారు. 8 మంది ఇరుక్కుపోయారు. చనిపోయారు అని ఒకరు.. చనిపోలేదని ఒకరు.. ఇలా మంత్రులు మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. బీఆర్ఎస్ వల్లే సొరంగం కూలిపోయిందని అంటున్నరు కొందరు మంత్రులు. ఇదేమీ అన్యాయం అని కేటీఆర్ ప్రశ్నించారు.

**చెవిలో రక్తం కారుతది...**

మనం ఉద్యమకాలంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మాట్లాడుకున్నాం. వాటి సాధనకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికి మంచినీళ్లు తెచ్చుకున్నాం. సాగునీరు అందివ్వడంతో వ్యవసాయ విస్తరణ కూడా జరిగింది. వరి పండించడంలో నంబర్ వన్‌లో ఉన్నాం. నిధుల విషయంలో.. తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపాం. సంపద సృష్టించి పేదలకు పంచిండు. ఎన్నో కొత్త ప్రాజెక్టులు నిర్మించాం.



# మల్లన్న కొత్త పార్టీ?

- సొంతంగా పొలిటికల్ పార్టీ పెట్టే చాన్స్
- బీసీ నేతలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్లాన్
- నాయకులతో చర్చించిన తర్వాత నిర్ణయం

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై కాంగ్రెస్ వేటు వేసిన తర్వాత ఆయన రాజకీయ భవిష్యతుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని హాట్ టాపిక్‌గా మారింది. బీసీ నినాదం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న తర్వాత ఏం చేయబోతున్నారు.. ఎలాంటి రాజకీయ ముందడుగు వేయనున్నారన్నది తెలంగాణ పాలిటిక్స్‌లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గత కొంత కాలంగా తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో తీన్మార్ మల్లన్న సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించనున్నారా? లేదంటే మరేదైనా పార్టీలో చేరుతారా? అన్నది ఉత్కంఠగా మారింది. అయితే, అన్ని పార్టీల్లోనూ బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా పోతోందంటూ ప్రతిసారీ తన గళాన్ని వినిపిస్తున్న తీన్మార్ మల్లన్న.. బీసీ నినాదంతో కొత్త పార్టీ పెట్టనున్నారన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇందుకు బలం చేకూర్చేలా.. ఇప్పటికే "అవసరమైతే బీసీలంతా కలిసి ఓ పార్టీ పెడతాం" అంటూ ఆర్. కృష్ణయ్య, వట్టె జానయ్య లాంటి బీసీ సీనియర్ నాయకులు బహిరంగంగానే ప్రకటనలు చేశారు. దీంతో.. బీసీ నాయకులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు నడుం బిగించిన తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టే దిశగానే అడుగులు వేసే అవకాశం ఉందని పలువురు అంచనా వేస్తున్నారు.

# ఇంకా ప్రజల వద్దే రూ. 2 వేల నోట్లు

- రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే
- చలామణిలో ఉన్న వాటిల్లో తిరిగి బ్యాంకుల నోట్లు 98.18 శాతం
- ఆర్బీఐ ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే జనాల వద్ద ఉన్నట్లు గుర్తింపు

**ఢిల్లీ:**

దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయ్యింది. అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2 వేల విలువైన నోటును ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్ఐబీ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగడ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్మూ, కాన్పుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నాగ్‌పుర్, దిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.



2
@ChattamTV
ఆదివారం
02.03.2025
CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిన్నెర మోహన్ నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ మాటే శిరోధార్యంగా ఎస్సీ వర్గీకరణ లక్ష్యం కోసం ఎంతో మంది అసువుల బాసిన మాదిగలు అమరులైనారని తెలిపారు. 100% మాదిగ కులస్తులకు సహకారం చేయడం కోసం, జాతి లక్ష్యం కోసం, మందకృష్ణ మాదిగ నిరంతరం కృషిచేస్తున్నారని గుర్తు చేశారు. వర్గీకరణ సాధించాలని మాదిగ కులస్తులు దృఢ సంకల్పంతో వృధా పోదు వృధా పోదు, మీ త్యాగం సాధిస్తాం సాధిస్తాం, అనే నినాదంతో అమరవీరులకు జోహార్ మాదిగ జోహార్ అంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బందారు పోశెట్టి, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి లసిం గారి నరేష్, ల సింగర్ రవి, ప్రసాద్, దక్కుల సాయిలు, పోశెట్టి, రవితేజ, బందారు రవి, ప్రభాకర్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ఎస్ఎల్‌బిసి టన్నెల్ ఘటన పరిశీలన


- **బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి నాగర్ కర్నూల్ ఎస్ఎస్‌బిసి (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్) టన్నెల్ కు బీజేపీ ఎమ్మెల్యేలు బయలుదేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో కార్మికుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ హత్యలే, ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షేత్ర స్థాయిలో ఘటన స్థలాన్ని పరిశీలించకపోవడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ సంఘటన జరిగి ఎనిమిది రోజులు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి క్షతగాత్రులను పరామర్శించలేదని ఎద్దేవ చేశారు. కాళేశ్వరంలో రెండు కోట్లతో పనులు చేపట్టిన ప్రభుత్వం దీనికి రెండు శాతం నిధులు కేటాయించినా సమస్య తీరేదని, కార్మికులకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా వారిపట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తూ వారికి ఎటువంటి సౌలభ్యాలు కల్పించకపోవడం విడ్డూరమని, కనీసం కార్మికుల పట్ల కనికరించని ప్రభుత్వం సామాన్యులపై ఈ ప్రేమ చూపుతుందని వారు దుయ్యబట్టారు. వీరి వెంట రాష్ట్ర బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

- **తాగునీటి కోసం 0.6 టీఎంసీల నీరు విడుదల**



**చట్టం, నాందేడ్ :** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను అధికారులు శనివారం ఎత్తినారు కేంద్రజలవనరుల సంఘం ఒప్పందం మేరకు జూలై 1వ తేదీన ఏటా తెరుస్తారు. 120 రోజుల పాటు ఈ గేట్లు తెరిచి ఉంటాయి. తిరిగి అక్టోబరు 29న మూసివేస్తారు. గేట్ల మహారాష్ట్ర బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, నిర్మల్ జిల్లా బాసర మీదుగా నీరు రాష్ట్రంలోకి ప్రవేశించి దిగువన ఉన్న శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు వైపు ప్రవహిస్తుంది. గేట్లు ఎత్తడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని బాసర తాసిల్దార్ పవన్ చంద్ర, ఎస్సై గణేష్ గోదావరి నది పరివాహక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, గోదావరి నదిలో చేపలు పట్టే జాలర్లకు నది పరివాహక ప్రాంతాల వారికి హెచ్చరికలు జారి చేశారు. కాగా 2013లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రతి ఏడాది జులై 1 నుంచి అక్టోబర్ 28 వరకు బాబ్లీ గేట్లు ఎత్తుతారు. అక్టోబర్ 29 నుంచి జూన్30 దాకా మూసి ఉంచుతారు. మధ్యలో మార్చి 1న మాత్రం తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీలను కిందకు వదిలారు. ఇప్పటికే గోదావరి నదిలో భారీ సంఖ్యలో వరద నీరు ఉండడంతో దిగువన పోచంపాడ్ ప్రాజెక్టులో అనుకున్న స్థాయిలో నీరు ఉన్నదని అధికారులు తెలిపారు. శనివారం కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో పాటు కే వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ యూజీడి హైదరాబాద్ ఎం చక్రపాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ప్రశాంత్, కడెం డిప్యూటీ ఇంజనీర్ నాందేడ్, మహారాష్ట్ర రవి, కొత్త శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సచిన్ దేవ్ కాంప్లె, జూనియర్ ఇంజనీర్ బాబులి, ప్రాజెక్ట్ వినయ సుశాంత్ రెడ్డి, రాంసాగర్ ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన మాదిగ అమరవీరులకు నివాళులు



**చట్టం గంగారం:** ఈ రోజు గంగారం మండల కేంద్రములో పద్మ శ్రీ అవార్డు గ్రహీత శ్రీ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు 1/3/2025 న ఉ.11గం.లకు గత 30సం.రాల నుండి మాదిగల హక్కుల కోసం రిజర్వేషన్ కోసం జరుగుతున్న పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి అమరులైన మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం గంగారం మండల ఎమ్మార్ పీస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్ పీస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాదిగ కోశాధికారి పెరకా కిరణ్ మాదిగ కార్యదర్శి పేరక రామస్వామి మాదిగ సహాయ కార్యదర్శి పేరక లాలయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి జన్ను యాకయ్య మాదిగ అధికార ప్రతినిది దార చిరంజీవి మాదిగ పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో పిలుట్లలో రోడ్డు పనులు



**చట్టం, శివ్వంపేట :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కృషితో మంజూరైన ఎంపీ ల్యాడ్స్ నిధులతో మండలంలోని పిల్లుట్ల గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం బీజేపీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. గ్రామంలోని మీది వాడ బీసీ కాలనీలో కమ్మరి అశోక్ ఇంటి నుండి 5 లక్షల రూపాయలు ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ సర్పంచ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, మండల పార్టీ ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, గ్రామకమిటీ అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్, ఎన్ఎచ్ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, మాజీ మెంబర్లు గుల్లయ్యగారి కిష్టయ్య, బోను పుల్లయ్య, పిల్లి రవి చేతులమీదుగా భూమి పూజతో పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా పెద్దపులి రవి, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావుతో గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నవించడంతో వెంటనే స్పందించిన ఎంపీ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి, ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్ మిగులు పనులకు, సీసీ రోడ్డు పనులకు నిధులు కేటాయించారాని గుర్తు చేశారు. గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ రఘునందన్ రావుకు పిల్లుట్ల గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో తలారి హన్మంత్, కొత్తపల్లి నాగరాజు, తలారి అశోక్, బోను నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## 11 రోజుల పాటు 3,508 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు పూర్తి

- **డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శిబిరం**
- **ఆర్ బి ఎస్ కే బృందం విద్యార్థులకు ప్రత్యేక వాహన సదుపాయం**



**చట్టం,షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత 11 రోజులుగా ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టళ్లలో విద్యార్థుల కోసం ప్రత్యేక కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మరియు సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సేవలు కొనసాగుతున్నాయి. 11 రోజుల పాటు 3,508 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని డాక్టర్ విజయలక్ష్మి స్పష్టం చేశారు. కంటి చూపులో లోపాలు ఉన్నవారిని గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా కంటి అద్దాలను ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో త్వరలో అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ శిబిరానికి శంషాబాద్, మహేశ్వరం, అమనగల్ మరియు షాద్ నగర్ డివిజన్ నుంచి ఆర్ బి ఎస్ కే వైద్య బృందం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఆసుపత్రికి తీసుకువచ్చి, పరీక్షలు పూర్తయిన వెంటనే తిరిగి వారి పాఠశాలలకు పంపించారు. వైద్యులు మరియు సిబ్బంది విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని నిష్ఠతో పని చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేసవి తాపానికి భద్రతగా విద్యార్థులకు గుడ్డే బిస్కెట్లు మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ మాధవి లత, డాక్టర్ విజయలక్ష్మి , హెల్త్ ఎద్యుకేటర్ జె. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో కంటి వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మలత, డాక్టర్ పుష్పలత, ఆప్టోమెట్రిస్టులు రమేష్, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ బర్కతుల్లా, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సానా, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఉజ్వల, డాక్టర్ రాగిణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య, ఫార్మసిస్టులు లోకనాథ్, అన్నపూర్ణ, అర్చిని, చిరంజీవి, ఏఎన్ఎం సునీత, జ్యోతి, విజయలక్ష్మి, అనిత మరియు ఎల్డీ కంప్యూటర్ ఆపరేటర్లు యూనీస్, విజయ, రవికుమార్, గౌస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



చట్టం రామగుండం కమిషనరేట్ : టాస్క్ ద్వారా వివిధ కోర్సుల శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ప్రారంభించినటువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం, సి ప్లస్ ప్రోగ్రామింగ్, టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ ,టాలీ ,జిఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్, డిగ్రీ,ఎంసీఏ, పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్ లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ తెలిపారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గజ్వేల్ కేంద్రంగా కోటి తలంబ్రాల దీక్ష ప్రారంభం

- **రామకోటి రామరాజు నిర్వీరామ కృషి, పట్టుదల అమోగం**
- **ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి**
- **లక్షల మంది భక్తులు గోటి తలంబ్రాల్లో పాల్గొననున్నారు**



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** శ్రీరామనవమి నాడు భద్రాచలంలో సీతారాముల కళ్యాణంలో గోటితో ఓలిచిన తలంబ్రాలు మాత్రమే వాడుతారు. ఈ గోటి తలంబ్రాల అవకాశం తెలంగాణ నుండి సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి దక్కింది. కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం శనివారం నాడు కృష్ణాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆజరై ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంతం నుండి ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. భద్రాచల దేవస్థానం వారు రామకోటి రామరాజు సేవను గుర్తించి ఇలాంటి అద్భుత కార్యక్రమం అప్పజెప్పడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే ఒడ్లను ఓలిపించి భద్రాచలం పంపించడం మళ్ళీ వారికి కళ్యాణం అనంతరం కళ్యాణ తలంబ్రాలు అందించడం అన్నది శ్రమతో కూడుకున్న పని, కానీ రామకోటి రామరాజు రామభక్తితో చేస్తున్నాడన్నాడు. అయన చేస్తున్న సేవలు అపారమైనవని, ఘనంగా సన్మానించి మరో భక్త రామదాసును చూస్తున్నాడన్నాడు. భక్తులందరికి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా గోటి తలంబ్రాల ప్యాకెట్లు అందజేశారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గత సంవత్సరం ఒకసారి 20కిలోలు, మరోసారి 150కిలోలు ఇవ్వగా ఈసారి 250కిలోల ఇవ్వడం వాటిని గోటితో ఓలిపించి భక్తితో భద్రాచలం పంపడం అన్నది రామకోటి రామరాజు కృషి పట్టుదలే కారణం అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన కూడా లెక్క చేయకుండా ముందుకెళ్లడం అయన రామభక్తి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో జశ్వంత్ రెడ్డి, యెల్లు రాంరెడ్డి, పేర్ల శ్రీనివాస్, యెలగందుల రాంచంద్రం ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి శ్రీనివాస్, బింగి స్వామి, ఉప్పల మధు, బందారు మహేష్, మెతుకు నర్సింలు, పాలకొల్లు వెంకట్రాంరెడ్డి, బల్లి నాగరాజు, అయిల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**చట్టం, శివ్వంపేట :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని పాఠశాల హెచ్ఎం మోహన్ రావు పేర్కొన్నారు. శివ్వంపేట మండల పరిధిలోని పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అరవింద్, జిల్లా విద్యాధికారిగా వినయ్, జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారిగా మనోజ్ కుమార్, మండల విద్యాధికారిగా అభిలాష్, ఉపాధ్యాయులుగా ఆయేషా, మధుప్రియ, పల్లవి, లత, వ్యాయామ ఉపాధ్యాయుడిగా చరణ్, ఉపాధ్యాయులుగా భూపాల్, రాఘవ, దీపక్ లు వ్యవహరించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో విధులు నిర్వహించిన విద్యార్థులు మాట్లాడుతూ మేము ఒకరోజు ఉపాధ్యాయ వృత్తి నిర్వహించడమే చాలా కష్టతరమైన బాధ్యతగా ఉందంటూ వారు వారి అభిప్రాయాలను వెల్లడించారు. మాకు ఒకరోజు ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తేనే, ఇంత కష్టతరంగా ఉందని, మా ఉపాధ్యాయులు ప్రతిరోజు ఎంతో ఓపికగా, విద్యా బోధన చేస్తూ, మమ్ములను క్రమశిక్షణతో ఉంచడం గొప్ప విషయమన్నారు. అయితే ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, నవ సమాజ స్థాపనకు ఇది ఎంతో కీలకంగా పనిచేస్తుందని, అటువంటి వృత్తిని మనము, మన సమాజం ఎన్నటికీ, ఎప్పటికీ సముచిత స్థానంతో గౌరవిస్తూనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ఉపాధ్యాయులు శాస్త్రుల వామన శర్మ, శ్రీధర్ రావు, శ్రవణ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీలత, చెన్నా, జగదీశ్వర్ లతోపాటు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కడియాల కుంట తండాలో వరుస దొంగతనాలు ... రైతులకు తీరని నష్టం

- **న్యాయం చేయాలంటూ పోలీసులకు రైతులు ఫిర్యాదు.**
- **దొంగల బెడద నుండి రక్షించాలని కార్మిక సంక్షేమ శాఖ నేత శ్రీను నాయక్ డిమాండ్.**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** ఫరూఖ్‌నగర్ మండలంలోని కడియాల కుంట తండాలో వరుసగా రెండోసారి కేబుల్ దొంగతనాలు జరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేత షాద్నగర్ నియోజకవర్గం కన్వీనర్ పి శీను నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు గ్రామంలోని పది బోరుబావుల వద్ద ఉన్న విద్యుత్ కేబుల్‌లను కత్తిరించి దొంగిలించారు. దొంగతనాల ధాటికి రైతులు తల్లడిల్లిపోతున్నారు. "అర్ధరాత్రి అయితే చాలు... రైతుల జీవనాధారమైన బోరు బావులను దోచేస్తున్నారు. ఇది రైతులపై మారణహోమంగా మారింది" అని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్ నగర్ నియోజకవర్గం కన్వీనర్ పి శ్రీను నాయక్ అన్నారు.

**వరుస చోరీలతో... రైతులపై భారీ భారం**

ఈ దొంగతనాల వల్ల రైతుల వ్యవసాయ పనులు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ఒక్కో రైతు రూ. 20,000 నుంచి రూ. 30,000 వరకు నష్టపోతున్నాడు. ముఖ్యంగా ఎండాకాలంలో నీటి అవసరం పెరిగే సమయంలో బోర్లు పని చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోతాయి.ఇప్పటికే ఫిబ్రవరి 17న కూడా ఇలానే దొంగతనం జరిగింది. ఒకే నెలలో రెండు సార్లు జరిగిన ఈ ఘటనలు గ్రామ రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ఈ ఘటనపై రైతులు తావ్ సింగ్, సేవ్యా, రమేష్, హర్యా, రాంసింగ్, దామ్లా, బూర్గుల కృష్ణయ్య, రవి, శ్రీను నాయక్ తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని, నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని వారు పోలీసులను కోరారు.కేబుల్ దొంగతనాల కారణంగా వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటోందని, ప్రభుత్వం దీనిపై కఠినంగా స్పందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రైతుల ఫిర్యాదులపై... పోలీసుల స్పందన**

ఈ ఘటనపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...దొంగతనాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు, నిందితులను త్వరలో గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మోకాన్పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం మోకాన్ పల్లి గ్రామంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 20 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు కార్యక్రమ నిర్వహన ఇంచార్జ్ హనుమంత రావు తెలిపారు. కంటి సమస్యలను నిర్ధారణ అయిన వారికి బోధన్ లోని లయన్స్ కంటి ఆస్పత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడుతుందని డాక్టర్ అజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉదయ్ చంద్రిక, పూజిత, రఫిక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్లో శనివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పదవ తరగతికి చెందిన 80 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు, పాఠశాల నిర్వహణకు సంబంధించిన అనేక బాధ్యతలను నిర్వర్తించారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ఈరోజు ప్రిన్సిపల్ గా సాయి చరణ్, విద్యాశాఖ మంత్రిగా చామంతి, కలెక్టర్ గా పసుపునూరి అక్షయ, DEOగా సాకృత్ , MEO గా కిరణ్మయి మాట్లాడుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. అంతేగాక ఈ స్వపరిపాలన దినోత్సవం పాఠశాల జీవితంలో మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.

## నేడు పిల్లుట్లలో ఉచిత వైద్య శిబిరం

**చట్టం న్యూస్ శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో హైదరాబాద్ బిగ్ టీవీ, కేకే హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నుండి మధ్యాహ్నం వరకు గ్రామస్తులకు అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా వైద్యం, మందులు అందించడం జరుగుతుందని సెక్రెటరీ నగేష్ తెలిపారు. అనారోగ్యం బారిన పడిన వారు పట్టణాలకు వెళ్లకుండా హాస్పిటల్ సిబ్బందే ఇక్కడికి వచ్చి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నందున వైద్య శిబిరాన్ని పిల్లుట్ల గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అందుకు గ్రామస్తులు, యువజన సంఘాలు, నాయకులు, అధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# షాద్‌నగర్‌లో ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ దందా

- అకడమిక్ సంవత్సరం ముందే అడ్మిషన్ల హడావిడి, భారీ ఫీజులు వసూలు
- ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి ... పర్యవేక్షణ చేపట్టాలి.
- రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్

**చట్టం , షాద్ నగర్ ప్రతినిధి:** షాద్‌నగర్‌లోని కొన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ విద్యను వ్యాపారంగా మార్చుకున్నాయి. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించి, భారీ ఫీజులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ పరిస్థితి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులపై భారీ ఒత్తిడిని కలిగిస్తోందని రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.

**అడ్మిషన్ కోసం టీచర్లపై ఒత్తిడి**

అకడమిక్ ఇయర్ పూర్తికాకముందే ఉపాధ్యాయులకు టార్గెట్లు విధించి, ఇంటి ఇంటికి వెళ్లి అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించాల్సిందిగా ఒత్తిడి తెస్తున్నారు. ఈ పద్ధతి ఉపాధ్యాయులను సేల్స్ ఎంప్లాయిస్‌గా మార్చినట్లు విమర్శలు వస్తున్నాయి. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**బ్యానర్లు, స్పెషల్ ఆఫర్లు – విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చిన యాజమాన్యం**

విద్యా సంవత్సరం మొదలవకముందే కొన్ని స్కూల్స్ స్పెషల్ ఆఫర్ పేరుతో భారీ ప్రచారం నిర్వహిస్తున్నాయి. బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ చేసి తల్లిదండ్రులను ఆకర్షించేందుకు స్కూల్ యాజమాన్యాలు పోటీ పడుతున్నాయి. ఈ ప్రక్రియలో విద్యా ప్రమాణాలు పక్కన పెట్టి, లాభాల కోసం పనిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**టీచర్లు ఇక సేల్స్ ఎంప్లాయిస్!**

అడ్మిషన్ల కోసం మరింత ఒత్తిడి తెస్తూ, "ఎక్కువ మంది విద్యార్థులను తీసుకువచ్చినవారిని స్కూల్ హెడ్ మాస్టర్‌గా ప్రమోట్ చేస్తాం" అని యాజమాన్యాలు హామీలు ఇస్తున్నాయి. ఈ పద్ధతి విద్యా రంగంలో నైతికతను దెబ్బతీస్తోందని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్**

ఈ వ్యాపార ధోరణిని తీవ్రంగా తప్పుబడుతూ, రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, "సినిమా టికెట్ల మాదిరిగా ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్న స్కూల్స్ గుర్తింపును రద్దు చేయాలి. అలాగే, బ్రోకర్ల ద్వారా అడ్మిషన్ల కోసం లాబీయింగ్ చేస్తున్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

**ప్రైవేట్ విద్యా సంస్థల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు**

ప్రైవేట్ స్కూల్స్ మౌలిక సదుపాయాలను బాగా కల్పిస్తున్నాయనే కారణంతో తల్లిదండ్రులు వారిని ఆశ్రయిస్తూనే ఉన్నారు. అయితే, విద్యను వ్యాపారంగా మార్చి లాభాల కోసం పనిచేసే స్కూల్స్‌పై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో చూడాలి. విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ఇప్పటికైనా నిద్ర వ్యవస్థను విడనడాలి. ఎస్ఎఫ్ఐ డిమాండ్.**

ఈ పరిస్థితి విద్యా రంగంలో నైతికత మరియు ప్రమాణాలను కాపాడుకోవడం కోసం తక్షణ చర్యలు అవసరమని స్పష్టంగా తెలుస్తోంది. ఎస్ఎఫ్ఐ ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.ప్రైవేట్ స్కూల్స్ యొక్క వ్యాపార ధోరణిని అరికట్టడానికి ప్రభుత్వం మరియు విద్యా శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మరియు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యను వ్యాపారంగా మార్చడం తప్పని స్పష్టం చేస్తూ, ఈ సమస్యపై ప్రజలు మరియు మీడియా దృష్టి సారించాలని కోరారు.



**ప్రభుత్వం మౌనం వీడాలి**

విద్యను వ్యాపారంగా మార్చి, లాభాల కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ పై వెంటనే పర్యవేక్షణ పెంచాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ విధానాలలో మార్పు లేకుంటే విద్యారంగం పూర్తిగా లాభదోపిడీ మాఫియాల చేతిలోకి వెళ్లిపోతుందని విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నారు.

## కమిషనరేట్ కు మూడు పోలీస్ జాగిలాలు...

- నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం..
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్



**చట్టం రామగుండం కమిషనరేట్:** నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్సప్లోసివ్ గుర్తింపు లో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పెరేడ్ పూర్తి చేసుకొని మూడు జాగిలాలు అందులో మూడు డాగ్స్ నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపు లో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్ ప్లోజివ్ గుర్తింపు లో, ట్రాకర్ డాగ్ (ట్రైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడం లో* సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్ కు రావడం జరిగింది. డాగ్స్, డాగ్స్ హాండ్లర్స్ సీపీ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ......నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను, నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడం లో,ఎక్స్ప్లోజివ్స్, బాంబ్స్ ను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సీపీ తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు వామనమూర్తి, శ్రీనివాస్,మల్లేశం, సంపత్, సిసి హరిష్, తదితరులు పాల్గొన్నారు.

## మా అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అమోఘం

- లోకేశ్వరం తాసిల్దార్ మోతిరాం



**చట్టం లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలానికి చెందిన మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు గత కొన్ని సంవత్సరాల నుండి అనాథ అభాగ్యులకు 50 మంది నిరుపేదలకు ఉచిత అన్నదానంతో ఇల్లు కోల్పోయిన వారికి మౌలిక వసతులు పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ తల్లిదండ్రులు కోల్పోయిన అనాథలకు అన్నదమ్ములు చేర్పించడం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ఆంజనేయులు స్థానిక తహసిల్దార్ మోతిలాల్ ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు కూతురు అల్లుడు బి.క్షేమ సుమిధ్ కుమార్ 2 వ పెళ్లిరోజును పురస్కరించుకొని లోకేశ్వరమ్ మండలం మోహలా గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లోకేశ్వరమ్ తహశీల్దార్ శ్రీ మోతిరాం హాజరై మహారాష్ట్ర వలస కూలీలకు దాదాపు 50 మందికి నూతన బట్టల పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలుగా ఆంజనేయులు చేస్తున్న సేవలను అమోఘం అని అదేవిధంగా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిరంతరం చేస్తున్న అన్నదానాన్ని కొనియాడడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఆలోచించి వృధా ఖర్చు చేయకుండా వారి వారి పుట్టినరోజు పెళ్లి రోజులను పేదవారికి సహాయం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు, లోకేశ్వరం సర్వేయర్ సునీత్, రమేష్, సుధాకర్, భోజన తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల సాధన కోసం లక్ష సంతకాల ఉద్యమం

- కాంగ్రెస్ పార్టీ 6 వేల పించన్ పెంచాలి.
- బోగస్ వికలాంగ సర్టిఫికెట్లను రద్దు చేయాలి.
- ఎన్పి ఆర్డి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:**వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించేలా చట్టసవరణ కోసం మార్చి 1 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పి ఆర్డి) రాష్ట్ర కమిటీ ప్రకటించింది.ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఇబ్రహీంపట్నం వినోబా నగరంలోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ లో జరిగింది. ఈ సమావేశానికి ఎన్పి ఆర్డి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కురువనేల్లి వేంకట్ ముఖ్య అతిథిగా హాజరై, లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మొదటగా రంగారెడ్డి జిల్లాలో ప్రారంభించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వేంకట్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు యూడిఐడి (UDID) కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లే, వికలాంగ పురుషులకు కూడా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలన్నారు. అంతేగాక, వికలాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వికలాంగ మహిళల సమస్యలు, హక్కుల సాధనపై చర్చించేందుకు మార్చి 21 నుంచి 23 వరకు హైదరాబాదులో రాష్ట్ర మహిళా సదస్సు జరుగుతుందని వేంకట్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరెడ్డి మాట్లాడుతూ... వికలాంగుల పింఛను రూ. 6,000కి పెంచాలని, అలాగే బోగస్ వికలాంగ సర్టిఫికెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కోని రాజు, కమిటీ సభ్యులు మదనపల్లి శ్రీనివాస్, కాకి నర్సింహ, షాద్‌నగర్ అధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అబ్బే సంతోష్, గంద్రతి మనిలా, అబ్దుల్‌పూర్ మెట్టు నాయకుడు జంగయ్య, జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇంచార్జ్ మర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలి

- విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలి.
- పి డి ఎస్ యు- నిర్మల్ జిల్లా కమిటీ.




**చట్టం, నిర్మల్ ప్రతినిధి;**రాష్ట్రంలో వెంటిలేషన్ పై ఉన్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలంటే ప్రస్తుతం ప్రవేశపెట్టి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని ఎస్సి మేనేజ్మెంట్ హాస్టల్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో PDSU జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగం సంస్థలలో నిధుల కొరత లేమితో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పరిస్థితి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ విద్యారంగాన్ని బాగు చేయాలంటే 15శాతం నిధులు కేటాయిస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజ్ రియంబర్స్మెంట్ ఇస్తామని రాష్ట్రంలోని చదువుకునే ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని మరియు మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ని ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారులకు వచ్చిన తర్వాత ఇవేమి నెరవేర్చలేదు. గత సంవత్సరం 7.3శాతం నిధులు మాత్రమే విధులు చేపట్టి కేటాయించి చేతులు దులుపుకున్నారని తద్వారా గత కేసీఆర్ ప్రభుత్వానికి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మధ్య ఎలాంటి భేదం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా రంగంలో ఎక్కువ శాతం చదివేది బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన పేద విద్యార్థులే. స్కాలర్షిప్స్, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం అంటే ఈ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసినట్టే. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ. 8వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని అదేవిధంగా అసెంబ్లీని కూడా ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్, నరేష్, నవీన్ లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే విజయం మీ సొంతం

- కష్టపడి చదివితే విజయం మీ సొంతం
- విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ
- ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్



**చట్టం, బైంసా :**పట్టుదలతో శ్రమిస్తే విజయం మీ సొంతం ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ అన్నారు ఈ సందర్భంగా శనివారం బైంసా పట్టణం లోని పదవ తరగతి పరీక్షలకు సిద్దమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ పంపిణీ చేశారు. బైంసా పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,ఆశ్రమ పాఠశాల,మైనారిటీ గురుకులం,శ్రీ మేధా హైస్కూల్, ఆల్ఫోర్స్ హైస్కూల్, చైతన్య హైస్కూల్,వాసవి హైస్కూల్, నారాయణ హైస్కూల్,వేదం హైస్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ట్రస్ట్ ఛైర్మెన్ మోహన్ రావ్ పటేల్ ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ..నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదివేమెళకువలు,అనుసరించాల్సిన విధానంపై వివరించారు.కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని, ప్రతి ఒక్కరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు మోహన్ రావ్ పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు ,పాఠశాల అధ్యాపకులు, ట్రస్ట్ టీం సభ్యులు బైంసా టౌన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా చాణిక్య వార్షికోత్సవం




**చట్టం,నిర్మల్ ప్రతినిధి :**నిర్మల్ జిల్లా కొండాపూర్ లో గల చంద్రశేఖర్ కన్వెన్షన్ హాల్ లో చాణక్య హైస్కూల్ తరంగ్ 2025, వార్షికోత్సవం శనివారం మధ్యాహ్నం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ.. సరస్వతీ తల్లి కొలువుదిరిన జిల్లా నిర్మల్ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో శ్రమిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చాణక్య హై స్కూల్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి టి. రామా రావు, మండల విద్యాధికారి జి. నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి వి. వినోద్ కుమార్, జిల్లా పరీక్షల విభాగం ఇంచార్జ్ వి. భాను మూర్తి,పాఠశాల డైరెక్టర్లు సి.హెచ్ వెంకట్ రెడ్డి, టి. ప్రమోద్ రావు, ఏ. ప్రభాకర్, కే. శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. హరీష్ కుమార్, జిల్లా ట్రాస్మా అధ్యక్షుడు పి. చంద్రా గౌడ్, వివిధ పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చట్టం, సిద్దిపేట అర్బన్:** బోధి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాలైనటువంటి ప్రయోగాలను చేసి చూపించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడిగే భాస్కర్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకతను విద్యార్థుల యొక్క తెలివితేటలను వెలికితీయడానికి సహాయపడుతుందన్నారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్ మల్లికా పాల్గొని ఇలాంటి కార్యక్రమాలకు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీలత, రఫత్ పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కత్తితో పొడిచి భార్య హత్య...



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)భార్యను భర్త కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన నిజాంసాగర్ చౌరస్తాలో చోటు చేసుకుంది. ఈ ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. కుటుంబ కలహాల కారణంగా నర్సింలు అనే వ్యక్తి తన భార్య మహేశ్వరిని నడిరోడ్డుపై కత్తితో పొడిచి చంపాడు. అదే కత్తితో పొడుచుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. నర్సింలు పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

## సామాజిక సేవకుడికి సమాజ్ విభూషణ్ పురస్కారం



**చట్టం, ముధోల్ :**మానవసేవే మాధవ సేవ అనే నానుడికి అక్షరాల నిజం చేసిన ఘనత గడ్డం సుభాష్ కు దక్కుతుంది. మండల కేంద్రమైన ముధోల్ చెందిన గడ్డం సుభాష్ మహారాష్ట్రలోని భోకర్ తాలూకా మాతుల్ లో సభాపతి శిరీష్ దేశము గోర్టేకర్ మాజీ సభాపతి బాలాసాహెబ్ చేతులమీదుగా సాహిత్య సమ్మేళన కార్యక్రమంలో సమాజ్ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తమ వంతు సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, రక్తం అవసరం ఉంటే రక్తదానం చేయడం వంటి కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అదే విధంగా తన సొంత వాహనంలో 24 గంటల పాటు స్థానికులకు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను సైతం కాపాడారు. సేవా కార్యక్రమాలను గుర్తించి స్థానికంగానే కాకుండా పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో సైతం సన్మానించడం తమ ప్రాంత ప్రజల సన్మానమని పేర్కొన్నారు. మెడల్ తో పాటు సమాజ్ విభూషణ్ పురస్కార పత్రాన్ని అందించారు. గత నెల క్రితమే సమాజ్ భూషణ్ పురస్కారం సైతం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా తనను ప్రోత్సహిస్తున్న శ్రేయోభిలాషులు, మిత్రులు, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. పురస్కారాన్ని తన తండ్రికి అంకితం చేస్తానని పేర్కొన్నారు. తాను బ్రతికున్నన్ని రోజులు నిజాయితీతో ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. రెండు పర్యాయాలు సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మహారాష్ట్రలోని ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. అవార్డు అందుకున్న సుభాష్‌కు స్థానికులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినందించారు.

## రైతుల పొలాల దగ్గర ట్రాన్స్ఫార్మర్స్ పగులగొట్టి కాపర్ వైర్ దొంగిలిస్తున్న నేరస్థుల అరెస్ట్



**చట్టం రామగుండం కమిషనరేట్:** తేదీ 22022025 రోజున ఆసా శంకర్ న్యూ సరస్వతినగర్, తీగలగుట్ట పల్లి, కరీంనగర్ ఎల్లంపల్లి గ్రామ శివారులో గల్లా ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి రాగి తీగ దొంగిలించారని పిర్యాదు మేరకు బి. వెంకటస్వామి, ఎస్ఐ అంతర్గాన్ అద్వర్యంలో చాకచక్యంగా దాదాపు (14) కేసులలో నిందితులైన నేరస్థులను గుర్తించి వాళ్ళను చాకచక్యంగా 01032025 రోజున ఉదయం 1100 గంటలకు బ్రాహ్మణపల్లి కాంటా వద్ద పెద్దపల్లి కి వెళ్ళడానికి ఆటో కోసం ఎదురు చూస్తున్న నేరస్థుడు ఏ 2. చింతల చంద్రమౌళి @ బుజ్జి , లేబర్, కప్పరావుపేట గ్రామం, వెల్గటూర్ మండలం, ప్రస్తుతం ఎన్టీఆర్ నగర్ కాలనీ, మంచిర్యాల, ఏ 3. వానరాసి లక్ష్మణ్ @ అద్రాసి లక్ష్మణ్ లేబర్,ఎన్టీఆర్ నగర్ కాలనీ, మంచిర్యాల ఏ 4. చింతల శ్రీనివాస్ @ చితారి శ్రీను ఎన్టీఆర్ నగర్ కాలనీ, మంచిర్యాల రైతుల పొలాల దగ్గర వున్నా ట్రాన్స్ఫార్మర్స్ పగులగొట్టి అందులో వున్నా కాపర్ వైర్ దొంగిలించి నేరస్థుడు వారణాసి వంశీ ఎన్టీఆర్ నగర్, మంచిర్యాల అనునతడికి అమ్ముతూ వచ్చిన డబ్బులను వారి జల్సాలకు వాడుకుంటున్న నేరస్థులను అరెస్ట్ చేసి వారి వద్దనుండి 45 కేజిఎస్ కాపర్ వైర్, సీజ్ చేసి నిందితులను రిమాండ్ కి తరలించనైనది.

నేరస్థులు మంథని, ఎన్టీపిసి , బసంత్ నగర్, వెల్గటూర్, గొల్లపల్లి, ధర్మపురి పోలీస్ స్టేషన్స్ పరిధిలోని గ్రామాలలో రైతులకు కరెంటు సప్లై చేయడానికి పెట్టిన ట్రాన్స్ఫార్మర్స్ ను పగులగొట్టి కాపర్ వైర్ ను దొంగిలించుకపోయినారు. వీరిపై ఇప్పటివరకు (14) కేసులు నమోదైనవి.

## ఎస్ఎల్బిసి శ్రీశైలం లెఫ్ట్ బాక్ కెనాల్ పరిశీలన

- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** శ్రీశైలం లెఫ్ట్ బాక్ కెనాల్ ఎస్ఎల్బిసి టన్నెల్ ను బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు.అనంతరం మహేశ్వర్ రెడ్డి కార్మికుల మృతులపట్ల సంతాపం ప్రకటించారు. ఈ కార్మికుల మృతికి రాష్ట్ర ప్రభుత్వం కారణమని అన్నారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ హత్యే అని మండిపడ్డారు. ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా సిఎం రేవంత్ రెడ్డి క్షేత్ర స్థాయిలో ఘటన స్థలాన్ని పరిశీలించకపోవడం ఏంటని ప్రశ్నించారు. మంత్రులు సైతం విహార యాత్రకు వచ్చినట్లు వచ్చి వెళ్ళడం సరికాదన్నారు. ప్రభుత్వం ముందుచూపు లేకుండా అనాలోచితంగా వ్యవహరించడం వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, హరీష్‌బాబు, ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్‌రెడ్డి తో పాటు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులునాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం

- జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా వివిధ మండలాల్లో పనిచేసే వృత్తిరీత్యా పదవీ విరమణ పొందిన అధికారులకు సన్మానం చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్. శనివారం ఉదయం నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎల్. దేవ్ రావ్ ఏఎస్ఐ మరియు ఎ.లక్ష్మా రెడ్డి ఏఎస్ఐ గారిని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ పూలమాల, శాలువ, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలను ప్రశంసించారు .ఈ సందర్భంగా ఎస్పి డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. సుమారు 36సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఏఎస్ఐగా సేవలను అందించిన వారి సర్వీస్ గురించి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ డి.ఉపేందర్ రెడ్డి, ఏఓ యం.డి.యునుస్ అలి,పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**చట్టం, కుంటాల :** పలు బాధిత కుటుంబాలను శనివారం ముధోల్ నియోజకవర్గం శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ పలు బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. పరామర్శించిన స్థానిక కుంటాల మండల కేంద్రంలోని లింబాB గ్రామంలో ఇటీవలే స్వర్గస్తులైన బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించిన అనంతరం వారి కుటుంబాలకు మన ధైర్యాన్ని అందించి మీకు అండగా నేనుంటానంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వర్గస్తులైన వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వీరి వెంట భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన బార్ అసోసియేషన్ హాల్ ప్రారంభం




**చట్టం, హయత్ నగర్:** హయత్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించిన బార్ అసోసియేషన్ హాల్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. విజయసేన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హాల్‌ను ప్రారంభించి, న్యాయవాద వృత్తి మహత్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ పి. శామ్ కోసి, అలాగే అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆర్.ఆర్. జిల్లా శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్, జనరల్ సెక్రటరీ ఎన్. సంతోష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.న్యాయవాద వృత్తికి కొత్త ప్రేరణ,ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ,నూతన బార్ హాల్ నిర్మాణం న్యాయవాదులకు మరింత సౌలభ్యం కలిగిస్తుందన్నారు. న్యాయవాద వృత్తి ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని, న్యాయ సేవలను అందించడంలో న్యాయవాదులు మరింత నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ నూతన హాల్ న్యాయవాదుల సమావేశాలకు, చర్చలకు, కేసులపై మంతనాలకు ఉపయోగపడనుంది. నూతన హాల్ సౌకర్యాలు న్యాయవాదులకు మరింత ఉపయుక్తంగా ఉండేలా తీర్చిదిద్దారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. భారీగా హాజరైన న్యాయవాదులునూతన హాల్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు, న్యాయవాదులకు, సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కొత్త హాల్ ప్రారంభంతో న్యాయవాదులకు మరిన్ని వసతులు అందుబాటులోకి వచ్చాయని, ఇది వారి వృత్తి జీవితాన్ని మరింత మెరుగుపరుస్తుందని హయత్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సిఐ, అబ్దుల్లాపూర్ మెట్ సిఐ, ట్రాఫిక్ పోలీసులు, కోర్టు సిబ్బంది, మహిళా న్యాయవాదులు, న్యాయవాద వృత్తిలో ఉన్న అనుభవజ్ఞులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక వైఖల్యంకై సదరం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి


- **అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు పై కలెక్టర్లు, ఇతర అధికారులతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ.. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా మెసేజ్ ల ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఈ నెల నుంచే అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి (యూనిక్ డిజేబిలిటీ ఐడి) కార్డును పొందవచ్చని తెలిపారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని, సదరం ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రక్రియపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సూచించారు. అలాగే పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ వీడియో కన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## యాసంగి లో ప్రతి గుంటకు సాగునీటిని అందిస్తాం

- **బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



**చట్టం, నిజాంసాగర్ :** యాసంగి సీజన్ లో నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న ప్రతి గుంటకూ పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని, నీటి కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్నామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ మధుసూదన్ తో కలిసి ఆయన శనివారం నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల తీరును పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలను పరిశీలించారు. అనంతరం గుల్గోస్తా వద్ద నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.. మొదటి ఆయకట్టు నుంచి చివరి ఆయకట్టు వరకు ఆయకట్టు కింద సాగవుతున్న పంటలు చేతికి అందేంతవరకు అధికారులు మరింత కష్టపడి పని చేయాలని సాగునీటిని అవసరాల మేరకే వినియోగించుకునేలా ఇటు అధికారులు అటు రైతులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగునీరు వృధా కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతూ నీటి విడుదల కొనసాగించాలని సూచించారు. ఆయకట్టు అవసరాల మేరకు తూముల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 1405.00 అడుగులు 17.80 టీఎంసీలకు గాను 1397.98 అడుగులు 9.311 టీఎంసీల నీరు నిల్వ ఉందని అన్నారు. ఆయకట్టు రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో నిజామాబాద్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దుర్గి శ్రీనివాస్,పిసిసి జనరల్ సెక్రెటరీ నగేష్ రెడ్డి,ఈఈ సోలోమన్ ఏఈఈలు శివ ప్రసాద్, సాకేత్ లు ఉన్నారు.

## వెంటనే సెల్ ఫోన్ టవర్ పనులను నిలిపి వేయాలి..



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ పట్టణములోని సాయిరామ్ నగర్ కాలోనిలో ఇండ్ల మధ్యలో ఓ ఇంటిపై ఏర్పాటు చేస్తున్న సెల్ ఫోన్ టవర్ పనులను నిలిపి వేయాలని కాలోనివాసులు శనివారం స్థానిక జహీరాబాద్ ఆర్డీఓ రాంరెడ్డి కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ మా కాలోనిలోని ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతంలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయడంవల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు అధికంగా ఉన్నందున వాటి పనులు వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హేతుబద్ధంగా, జవాబుదారీతనంతో పాలిస్తా.. ఎమ్మెల్యే

- **ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు స్పష్టంగా వివరించండి.**
- **కార్యకర్తల ప్రచారం బలోపేతం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ఆదేశాలు**
- **ప్రతి పక్షాల ఆరోపణలను బలంగా తిప్పి కొట్టాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపు.**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుతున్నామని, మిగిలిన వాటిని త్వరలో అమలు చేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం మీడియా సమావేశంలో అన్నారు .ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ, ఇందిరమ్మ భరోసా, గృహజ్యోతి వంటి పథకాలపై మరింత అవగాహన కల్పించాలని వివరించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రజలకు సమగ్రంగా తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన అన్నారు. 8090% ప్రజలు పథకాల ప్రయోజనం పొందుతున్నా, కార్యకర్తలు ప్రచారం కొంత బలహీనంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు.

**షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి..**

ఇప్పటి వరకు షాద్ నగర్ నియోజకవర్గంలో ఎస్డిఎఫ్ ద్వారా మంజూరైన నిధులు రూ.9.50 కోట్లు కాగా, మహాత్మా గాంధీ ఎస్ఆర్ఎస్ ద్వారా మంజూరైన నిధులు రూ.8.17 కోట్లు, కొత్తూరు మున్సిపాలిటీకి హెచ్ఎర్డీసీఎల్ ద్వారా రూ.50 కోట్లు, రోబ్ వై జంక్షను మంజూరైన నిధులు రూ.184.00 కోట్లు, డబుల్ బెడ్రూమ్ల బ్యాలెన్స్ పనులకు మంజూరైన నిధులు రూ.2.50 కోట్లు, సీఆర్ఆర్ గ్రాంట్స్ ద్వారా రూ.20 కోట్లు, షాద్నగర్ మున్సిపాలిటీకి రూ.39.72 కోట్లు, కొత్తూరు మున్సిపాలిటీకి రూ.3.35 కోట్లు, కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రూ.150 కోట్లు, ఎంఆర్ఆర్ గ్రాంట్స్ ద్వారా మంజూరైనవి రూ.15.35 కోట్లు, ఎస్టిఎస్ఎఫ్ నిధులు రూ.10 కోట్లు, ఎంజీఎన్ఆర్జీఎస్ నిధులు రూ.1 కోటి, సీఆర్ఆర్ఎస్పీపీ ద్వారా రూ.9.99 కోట్లు, మొత్తం రూ.506.33 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇంకా పెండింగ్లో ఉన్న ప్రతిపాదనల్లో షాద్నగర్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, సీఆర్ఆర్ గ్రాంట్స్ ద్వారా ప్రతిపాదించిన నిధులు రూ.88 కోట్లు, ఆర్అండ్ బీ గెస్ట్ హౌజ్ నిర్మాణం కోసం రూ.9.20 కోట్లు, ఆర్అండ్ సబ్ డివిజన్ భవనం కోసం రూ.3 కోట్లు, ఆర్అండ్ బీ శాఖ ద్వారా మంజూరైన నిధులు రూ.56 కోట్లు, ఇలా ప్రతిపాదించిన నిధులు మొత్తం రూ.206.2 కోట్లు అని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు సంబంధించి రూ.20.5 కోట్లు, షాద్ నగర్ జంక్షన్ నుండి అన్నారం చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.50 కోట్లు ఉన్నాయని, అదేవిధంగా జిల్లేడ్ చౌదరిగూడ, నందిగామ మండల కాంప్లెక్స్ సముదాయం నిర్మాణం కోసం ప్రతిపాదనలు, కొందూరు, కొత్తూరు మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలల మంజూరికి ప్రతిపాదనలు, అదేవిధంగా కొందుర్గు మినీ స్టేడియం, షాద్ నగర్ పాలిటెక్నిక్ కళాశాల, షాద్ నగర్లో ఐటీఐ కళాశాల, కొత్తూరు మండలం ఇన్ములనర్వ గ్రామంలో బస్టాండ్ నిర్మాణం, చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాడ నగర్లో డయాలసిస్ కేంద్రం, నందిగామ తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం మంజూరీకై ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. అభివృద్ధి పెద్దఎత్తున చేపడుతుంటే ప్రతిపక్షాలు అధికార పార్టీపై ఆరోపణలు చేసేందుకు బజారులో వడ్డీ బట్టలు చింపుకుంటున్నారని ధ్వజమెత్తారు. దశల వారీగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తిరుతుందని వీర్లపల్లి శంకర్ స్పష్ట చేశారు. ప్రతి కార్యకర్త నాయకుడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఖచ్చితంగా వివరించాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు. ప్రచార ఉద్యమంలో మీడియా కూడా సహకరించాలని ప్రజలకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి తమకు తోడ్పాటు అందించాలని తెలిపారు.

**హేతుబద్ధంగా, జవాబుదారీతనంతో పాలిస్తా..**

నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా, హేతుబద్ధంగా, పూర్తి జవాబుదారీతనంతో పాలిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గతంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టారని, అన్ని వర్గాలను బాధించారని పేర్కొన్నారు.తాను మాత్రం అలాంటి తీరు ప్రదర్శించబోనని, ప్రశ్నించే వారికి గట్టిగా సమాధానం చెబుతామని, అవసరమైతే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రతీకారాలకు తావులేకుండా, ప్రజలకు న్యాయమైన పాలన అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వీరేశం, జంగ నర్సింహ్మ యాదవ్, రాజు, సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి రోజు కేంద్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

- **ఢిల్లీలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు**
- **తెలంగాణ నుండి రాజేష్ బాబు హాజరు**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పూజనీయులు సేవాలాల్ జయంతి రోజున కేంద్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని బంజారా సేవా సమితి తెలంగాణ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేష్ బాబు డిమాండ్ చేశారు. అంతకుముందు దేశ రాజధాని ఢిల్లీలో 268 సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నుండి స్పీకర్ ఓం బిర్లా మాజీ ఎంపీ బిజెపి సీతారాం మహారాజ్ పాల్గొనగా అనంతరం తెలంగాణ ప్రాంతం నుండి రాజేష్ బాబు మాట్లాడుతూ... ఇప్పటికే మన భారత దేశంలో 1200 కోట్లు బంజారా లు కలిగి ఉన్నారని వారి కోసం కేంద్ర ప్రభుత్వమే కాకుండా వివిధ రాష్ట్రాల్లో బంజారా కోసం ప్రత్యేక మందిరాలు మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కేంద్ర టూరిజం శాఖ మంత్రి గజానంద్ సేకవతును ప్రత్యేక వినతి పాత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా సేవాలాల్ మహారాజ్ బంజారాలకు ఆరోగ్య దేవతగా భావించే బంజరులు సేవలాల్ మహారాజ్ కర్ణాటకలో జన్మించిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో విస్తృతంగా పర్యటించి మహారాష్ట్రలో పరమపదించారు వారిని బంజారారులు కులదైవతగా స్ఫూర్తిని తీసుకొని కు ప్రతి సంవత్సరం బంజరులు దీక్షను చేపట్టి వెళ్తారు. ఈ నేపథ్యంలో భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రంలో చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం ఉండగా అప్పట్లో సేవలల్ మహారాజ్ దీక్ష భూమి కోసం ఒక ఎకరాన్ని కొనుగోలు చేయగా కొందరు ఆ భూమిని అన్నికరాంతం చేశారని గతంలో సేవలాల్ మహారాజ్ అమ్మవారి సేవలు 41 రోజులు దీక్ష చేపట్టారని కొనియాడుతూ ముఖ్యంగా నార్త్ సౌత్ జోన్ వారు భారతదేశం నుండి తిరుపతి వెళ్లే మార్గాన బాసర పుణ్యక్షేత్రం కలదు ఇటీవలనే బాసరలో భారీ పెద్ద సంఖ్యలో సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించగా అదేవిధంగా సేవలాల్ మహారాజ్ జయంతిని వారి పుట్టినరోజు ఫిబ్రవరి 10వ తారీఖున సెలవుగా ప్రకటించాలని కోరుతూ ఇప్పటికే ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు జాతర రాజేష్ బాబు ప్రముఖ గాయకులు మోహన్ నాయక్ ఆదిలాబాద్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ రాజేష్ బాబు తుకారాం రాథోడ్ పలువురు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలు చేస్తున్న మహిళను పట్టుకున్న పోలీసులు




- **వరుస దొంగతనాలు చేస్తున్న మహిళను పట్టుకున్న పోలీసులు**

**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని బిచ్కుంద బస్ స్టాప్ నుండి వరుసగా మహిళల మెడలో నుంచి బంగారు గుండ్లు దొంగతనం చేస్తున్న మహిళను శనివారం ఉదయం బిచ్కుంద బస్ స్టాప్ నందు పట్టుకోవడం జరిగిందని బిచ్కుంద సీఐ జగడం నరేష్ పేర్కొన్నారు.ఆమె పేరు శాంతాబాయి మధుకర్ కాంబ్లే నివాసం కమల్ నగర్ తాలూకా ఔరద్ కర్ణాటక స్టేట్ అను ఆమె బిచ్కుంద బస్ స్టాప్ కు వచ్చి రద్దీగా ఉన్న బస్సు వద్దకు వెళ్లి ప్యాసింజర్లతో కలిసి ఎక్కుతున్నట్టుగా బస్సు ఎక్కుతూ మహిళ మెడలో ఉన్న బంగారు గుండ్లను తెంచుకొని ఆ బస్సు ఎక్కకుండా తిరిగి అక్కడి నుంచి ఆటో స్టాండ్ కి వెళ్లి ఆటో ఎక్కి జుక్కల్ చౌరస్తా నుండి ఆనేగావ్ మీదుగా కమల్ నగర్ కు చేరుకునేది బిచ్కుంద బస్ స్టాప్ నుండి ఇప్పటివరకు వరుసగా గోడమీది సాయవ్వ,గాండ్ల సాయవ్వ, దోమటి శకుంతల సాయవ్వ,వారి మెడలో నుండి మొత్తం 5 తులాలు బంగారు గుండ్లను వారి మెడలో నుండి తెంపుకొని దొంగలించినది ఇట్టి మహిళను పట్టుకుని నాలుగు కేసులలో దొంగలించిన 5 తులాల బంగారు నగలను తిరిగి పంచుల సమక్షంలో కమల బాయి వద్దనుండి స్వాధీనం చేసుకొని మరియు కమలా బాయి అనే మహిళను జ్యుడిషరీ రిమాండ్కు పంపడం అయినది అని బిచ్కుంద సీఐ జగడం నరేష్ తెలిపారు . దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నదీమ్ ను, బిచ్కుంద పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు

## మెదక్ పట్టణంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృతంగా పర్యటించి పట్టణంలో రాబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల స్థలాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్ల పైనఎక్కడ కూడా చెత్త కనిపియ్యకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## 41 రోజుల హనుమాన్ దీక్షా ప్రారంభం

- **భక్తులకు హనుమాన్ మాలలు వేసిన గురుస్వామి**
- **హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగిన అంజన్న దేవాలయం.**



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ చెరువు కట్ట అంజన్న దేవాలయం వద్ద 41 రోజుల హనుమాన్ దీక్షా ను మాలలు వేసి ఆలయ ప్రధాన అర్చకులు సలక ఆత్రేయ శర్మ ప్రారంభించారు. భక్తులకు హనుమాన్ మాలలు వేసి దీక్షా నియమాలు పాటించాలి అని సలాక ఆత్రేయ శర్మ తెలిపారు. మాల ధారణ సమయంలో హనుమాన్ నామస్మరణతో పెద్ద చెరువు కట్ట అంజన్న దేవాలయం మారుమ్రోగింది. వివరాలు ఇలా ఉన్నాయి. తూప్రాన్ పట్టణంలో శ్రీ వీరంజనేయ స్వామి ఆలయంలో ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు హనుమాన్ మండల దీక్షమాలధారణ చేపట్టారు. గత 40 సంవత్సర లుగా ఇక్కడ మలధారణ తో పాటు ఈ ఆలయం వద్దనే మాల విరమణ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. భక్తులు కోరిన కోరికలు తీర్చు హనుమాన్ ఆలయం గా ప్రఖ్యాత గాంచినా ఆలయం ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో మాల విరమణ రోజు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు లక్ష పూలు ఆకు లతో అభిషేకం వేలాది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పీఠాధిపతులు ప్రజా ప్రతినిధులు చుట్టుపక్కల మండల ప్రజలు భారీ సంఖ్యలో హాజరవుతారు. ఆలయ ప్రాంగణం శోభాయ మానంగా కాషాయ రంగుతో వెలుగొందుతోంది.


## మంజీరా నదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి





**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లాలోని ఏడుపాయల మంజీరా నదిలో నీటమునిగి ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ఇందిరా నగర్ కాలనీకి చెందిన కృష్ణ (20), శ్యామ (21) లు మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు.తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని చిన్న ఘనపూర్ మంజీరా నది రెండవ పాయ బ్రిడ్జి వద్ద స్నానానికి వెళ్లారు. మంజీరా నది రెండవ పాయలో నీటి మడుగులు మునిగిపోవడంతో కృష్ణ షామలు ఇద్దరు నీట మునిగారు. వెంటనే మృతుల బంధువులు మత్స్య శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గజ ఈత గాళ్ళ సహాయంతో నదిలో గాలించారు. నదిలో కృష్ణ, శ్యామల మృత దేహాలు వెలికి తీశారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కుక్కలు అడ్డు రావడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలం మొలంగూర్ ఎక్స్ రోడ్డు వి.ఎస్.ఆర్ గార్డెన్ వద్ద జరిగిన ఈ ఘటనలో గుంటి ఐలయ్య (65) అనే వ్యక్తి కుక్కల దాడిలో గాయపడ్డారు. ఘటన వివరాలు సైదాపూర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన గుంటి ఐలయ్య కొత్తగట్టుకు వెళ్లి వస్తుండగా, వి.ఎస్.ఆర్ గార్డెన్ వద్ద కుక్కలు ఒకదానితో ఒకటి పోట్లాడుకుంటూ ఆయన టీవీఎస్ ఎక్సెల్ వాహనానికి అడ్డు వచ్చాయి.దీంతో ఆయన ఒక్కసారిగా కిందపడి కుడిచేయి విరిగింది.స్థానికులు 108కి ఫోన్ చేయడంతో, సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ నర్రా సదన్ రెడ్డి, లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి, అంబులెన్స్ లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# నేటి నుండి రంజాన్ పండగ ప్రారంభం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** మైనార్టీ సోదరులకు రంజాన్ నెల ప్రారంభం కావడంతో కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి ( నందు పటేల్) మాట్లాడుతూనేటి నుండి నెల రోజుల వరకు, ఉపవాస దీక్షలతో ప్రారంభించి, నెలరోజుల తర్వాత, పండగ జరుపుకునే, మండల మైనార్టీ మైనార్టీ నాయకులకు సోదరీ సోదరీమణులకు రంజాన్ పండగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన, ప్రత్యేక ప్రార్థనలతో మండల పరిధిలోని గ్రామ గ్రామమున పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి మండల మైనార్టీ నాయకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి రోజూ 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలి

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



కమీషనర్ పంచాయతీ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి హనుమకొండ టెలికాన్ఫరెన్స్ తీసుకుని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను పూర్తి చేయడానికి ప్రతి రోజూ 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేసినందున మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరకాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఇ.జి.ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సోమవారం నుంచి కూలీల సంఖ్యను పెంచాలని నర్సరీలలో రోజు రెండుసార్లు వాటరింగ్ చేయాలని, ప్రైమరీ బెడ్లలో విత్తనాలు వేసి ఉంచాలని చెప్పారు.అలాగే ప్లాంటేషన్ కు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా పెట్టిన మొక్కలన్నింటికీ రెగ్యులర్ గా నీళ్లు పట్టాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని ట్యాంకర్ పేమెంట్లు రెగ్యులర్ గా చేయించాలని ఆదేశించారు ఇంకా ఎవరికైనా ఉపాధి హామీ పనులు మంజూరీ అవసరం ఉన్నట్లయితే అట్టి పనులన్నీ కూడా రెండు రోజులలో ఎస్టిమేషన్ పూర్తి చేసి శాంక్షన్ కి పంపించ వలసిందిగా ఆదేశించారు. ప్రతి గ్రామంలో కూడా దండోర వేయించి ఉపాధి హామీ కూలీలకు పనులు ప్రారంభిస్తున్నట్లుగా సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది.అనంతరం గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఏదైనా ఇబ్బంది ఉంటే ముందుగానే పై అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు అలాగే ఈనెల 15 వరకు గ్రామాలలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ప్రతి రోజూ సానిటేషన్ పనులను పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఏ.పీ.ఓ ఇందిర ఈసీ రజనీకాంత్ టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు,సుమలత పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం

- మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు మండల నాయకులు పెరిక శ్రీనివాస్



**చట్టం నసురుల్లాబాద్:** నెరవంక కనిపించడంతో, నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభమైనట్లు ఈ సందర్భంగా మండలం మైనార్టీ నాయకులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన , నేటి నుండి నెల రోజుల వరకు ఉపవాస దీక్షలతో మైనార్టీ సోదరులు సోదరీమణులు ప్రత్యేక ప్రార్థనలతో, పవిత్రమైన రంజాన్ పండగ ప్రారంభ సందర్భంగా మండల మాజీ ఉమ్మడి మండల కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ మైనార్టీ సదర్ లకు మండల మైనార్టీ నాయకులకు, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కెసిఆర్ క్రికెట్ కిట్ వాలీబాల్ సామాగ్రి క్రీడాకారులకు పంపిణీ



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్:** తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ క్రికెట్ కిట్ వాలీబాల్ ఇతర సామాగ్రి క్రీడాకారులకు పంపి ని,కామారెడ్డి జిల్లా నసురుల్లా బాద్ మండలం నాచుపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గంపల శంకర్, జిలకర సాయిలు, మాడ లక్ష్మణ్, షేక్ అయూబ్, గైనిసుధాకర్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ నాగభూషణ విద్యాలయంలో ఘనంగా వార్షికోత్సవం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో శనివారం వైభవంగా వార్షికోత్సవం నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలించి కార్యక్రమాన్ని ప్రారంభించగా అంతకుముందు నాగభూషణ విద్యాలయం చెందిన విద్యార్థిని విద్యార్థులు కూచిపూడి భరతనాట్యం వివిధ దారుణాలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టగా నృత్యాలు చేయగా పలువురిని అబ్బురపరిచారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు మాట్లాడుతూ ఇప్పటికే గతంలో మా పాఠశాలలో పదికి పది శాతం మార్పులు సాధించిన విద్యార్థులు ఎందరో ఉన్నారని ఇప్పుడు కూడా జిల్లాలోని మా పాఠశాల పేరు ప్రఖ్యాతి గాంచాలంటే విద్యార్థులు కష్టపడి పదో తరగతిలో ఎటువంటి భయంతో గురి కాకుండా శాంతియుతంగా పరీక్షలు రాసి పాఠశాల పేరు నిలబెట్టాలని ఆశిస్తూ పదో తరగతి విద్యార్థులకు ఆశీర్వచనం అందించారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొండూరి ప్రతాప్ రావు భారతీయ జనతా పార్టీ బాసర మండల అధ్యక్షులు సాయినాథ్ పటేల్ పూర్వ విద్యార్థులకు జర్నలిస్టులకు శాలువా లేకుంటే ఘనంగా సత్కరించారు ఇప్పటికే పాఠశాల నుండి సైనిక్ నేవీ నర్స్ ఉపాధ్యాయులు లాంటి అనేక మంది విద్యార్థులు కొలువుల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని విద్యార్థులు మరిన్ని శిఖరాలు అధిరోహించి పాఠశాల పేరు నిలబెట్టాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సులోచన ఉపాధ్యాయులు శరత్ కుమార్ సంతోష్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోషకులు పాఠశాల సిబ్బంది వ్యాసపురి కన్యక పరమేశ్వరి ట్రస్ట్ ఇంచార్జ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజీ వీలు దొంగతనం



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన సుంకరి సురేష్ అనే రైతుకు చెందిన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో అతని పొలం వద్ద ఉన్న ట్రాక్టర్ కు చెందిన కేజీ వీల్, గొర్రును గుర్తు తెలియని దుండగులు దొంగిలించారని రైతు తెలిపారు. కేజీ వీళ్లు ,గొర్రు, దొంగతనం చేసి తీసుకువెళ్లడం వల్ల, దుక్కు దున్ని సాగు చేసుకుని పంటలు వేసుకునే సమయంలో, దొంగతనంజరగడం వల్ల పంటలు వేయడం మానుకోవాల్సి వస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొంగతనం విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసిన్నట్లు భీంగల్ రైతు సుంకరి సురేష్ తెలిపారు.

# అమరవీరుల దినోత్సవం స్మరించుకోవటం మన బాధ్యత : ఎమ్మార్పీఎస్ రాజా



**చట్టం భద్రాద్రి, కొత్తగూడెం ప్రతినిధి :** మాదిగ అమరవీరుల దినోత్సవం త్యాగల్లో అన్నిటికంటే గొప్ప త్యాగం ప్రాణ త్యాగం అలాంటి వీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అలవాల రాజా అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎంఎస్, ఎంఎస్ఎఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం డప్పు దరువులతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎస్పి ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాలు ఇన్చార్జ్ అలవాల రాజా పెరియార్ మాట్లాడుతూమాదిగ జాతి చిరకాల ఆకాంక్ష ఎస్సీల వర్గీకరణ లక్ష్యసాధన కోసం తమ విలువైన ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరులు తెల్ల బండ్ల రవి మాదిగ, చిర్రా నాగేశ్వరావు మాదిగ, మీరా సాహెబ్ మాదిగ, జింజారపు ప్రభాకర్ మాదిగ, పొన్నాల సురేంద్రమాదిగ నడిమింట్ల దామోదర్ మాదిగ, ములుగు మహేందర్ మాదిగ, దర్శనాల భారతి మాదిగ, పెద్దడ ప్రకాష్‌రావు మాదిగ, బండారు పోచులయ్యమాదిగ, కోడూరి రాజ ఎల్లయ్య మాదిగ, చాట్ల కాంతారావు మాదిగ, రావులపల్లి నరసింహమూర్తి మాదిగ, గద్దల భాస్కర్ మాదిగ, అగ్నిపర్తి తిరుపతి మాదిగ, జిల్లాలో, నియోజక వర్గంలో, మండలంలో ఎందరో అమరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్య అసువులు బాసిన అమరుల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని, అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం సమాజ హితం కోసం మాన్యులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో అమరుల ఆశయ దారిలో శ్రమిస్తామని, భవిష్యత్తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళ సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి మాదిగ, పోల్లురి సంధ్య మాదిగ, లక్ష్మి మాదిగ, ఇసంపల్లి లలిత మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ, భద్రాచలం పట్టణ సీనియర్ నాయకులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, రాయల రాము మాదిగ, ఇసంపల్లి ముత్యం మాదిగ, మేడ్చెర్ల లక్ష్మణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు బందెల రామకృష్ణ మాదిగ, తుంగ వెంకన్న మాదిగ, కొట్టే సాయి మాదిగ,కనుకు శ్రీనివాస్ మాదిగ, కనుకు సాగర్ మాదిగ, నరందాస్ శివశంకర్ మాదిగ,రాజు మాదిగ, అవులూరి శీను మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎం ఎస్ ఎఫ్ పట్టణ నాయకులు కనుకు పుష్పరాజు మాదిగ, కుర్రాజుల సాయి చరణ్ మాదిగ, ఇరుగు బాలాజీ మాదిగ, అగ్నిపర్తి జ్వాలజ, దీప్తి, స్వప్న, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్రిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులకు వెల్లడి



**చట్టం ,నిర్మల్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణలో పాల్గొనబోవు అధికారులు అందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అయా అధికారులంతా తమ తమ విధుల పట్ల క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణకై నియమించిన చీఫ్ సూపర్ ఇండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇతర అధికారుల వివరాలను తెలుసుకున్నారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల్యమిత్రుల ఆత్మీయ సమ్మేళనం

- గుర్తు చేసుకున్న మధురస్మృతులు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేటలో బాల్యమితుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 35 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న బాల్య ఆత్మీయ మిత్రులు తమ చిన్ననాటి మధురానుభూతిలను . ఆత్మీయతను పంచుకున్నారు. మూడున్నర దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ మిత్రులు ఒకరి ఒకరిని ఒకరు చూసుకుని పరస్పర పరిచయాలు చేసుకొని. ఆ లింగనం చేసుకుంటూ తమ ఆత్మీయతను పంచుకున్నారు. పాఠశాలలో చదువుకునే రోజుల్లో తాము చేసిన కొంటే చిలిపి చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ముఖ్యంగా ఈ బాల్య ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాటుచేసిన వినోద్ మొదని ని పలువురు అభినందించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి అమెరికా దేశం నుండి విచ్చేసిన గోపి సిరినేని. దేవేందర్ రెడ్డి, రాజేందర్. జ్ఞానేశ్వర్ లు వచ్చి. సిద్దిపేట తో వున్న అనుబంధాన్ని.. ఆప్యాయతలు పంచుకున్నారు. తాము ఎంత ఎత్తు కు ఎదిగినప్పటికి తమ పుట్టిన నేలను. బాల్య మిత్రులు చూస్తే తమకు ఎంతో సంతోషం కలిగినదన్నారు. తామెంత సంపాదించినప్పటికీ కలగనీ సంతృప్తి తమ బాల్యమితులను కలుసుకోవడం కలిగిందన్నారు. పాఠశాల 1988 బ్యాచ్ ద్వారా సేవ కార్యక్రమంలో చేపడతామన్నారు. తమకు తమకు పరస్పర సహకారం చేసుకోవాలన్నారు. వివిధ సేవ కార్యక్రమాల్లో తమవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. తమన్నంతటిని ఒక వేదిక మీద చేర్చిన తమ మిత్రుడు వినోద్ మొదానీ నీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఏటా ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడానికి వచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుందామన్నారు అనంతరం నిర్వాహకులను ఆత్మీయ సమ్మేళనం మేమేంటోలు ఇచ్చి సన్మానించారు. అనంతరం ఆట పాటలను నృత్యాలతో అలరించారు.. ఈ కార్యక్రమంలో మిత్రబృందం వంశీధర్ రావు, సురేందర్, అశోక్ సిద్ధులు, పాండు, నరేందర్ ఫయాజ్, కొండల్, బి ఎల్ శీను, మోహిన్ బాబా, నర్సింగరావు, సత్యనారాయణ, ఆనంద్, ఉత్తంరావు కనకయ్య రాజ్ బహదూర్, రాజేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్‌టైం.. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో 1.05 లక్షల మంది భక్తుల సందర్శన..



ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు గత ఏడాది కంటే అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించారని దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం దేవస్థానం అధికారులు, దేవస్థానం వైదిక కమిటీ, అన్ని విభాగాల అధికారులు, పర్యవేక్షకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాల్లో మహాశివరాత్రి వరకూ దాదాపు ప్రతి రోజూ గతానికంటే ఎక్కువ మంది భక్తులు ఆలయాన్ని సందర్శించారన్నారు. మహాశివరాత్రి పర్వదినం రోజు అత్యధికంగా 1,05,906 మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని పేర్కొన్నారు. మహాశివరాత్రి నాడు ఇంత ఎక్కువ సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి అన్నారు. గతేడాది మహాశివరాత్రి నాడు 1,00,950 మంది భక్తులు ఆలయాన్ని సందర్శించారన్నారు.

## విద్యార్థికి రాష్ట్రస్థాయి పురస్కారం



**చట్టం భీంగల్ :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యార్థులకు సైన్స్ ఫిక్షన్ కథల పోటీలు నిర్వహించారు. భీంగల్ మండలంలోని బాచన్ పల్లి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న రావుట్ల లిఖిత్ ఉపాధ్యాయినిల ప్రోత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొన్నాడు.అతను రాసిన అంతరిక్షం అనే కథకు బహుమతి లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలగంగాధర్ శనివారం తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో కలిపి 143 కథలు రాగా అందులోంచి పది ఉత్తమ కథలను ఎంపిక చేశారని త్వరలోనే నగదు ప్రశంస పత్రాన్ని అందజేస్తారని పేర్కొన్నారు. ఆర్ లిఖితను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## రికవరీ మొబైల్ అందజేత



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల 01 మార్చి 2025 నాడు భీంగల్ పోలీస్ స్టేషన్ నందు భీంగల్ SI జి.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం, వివిధ కారణాల ద్వార భీంగల్ మండల పరిధిలో పోగొట్టుకున్న (7) ఆండ్రాయిడ్ మొబైల్ లను CEIR Portal ద్వారా రికవరీ చేసి భీంగల్ CI పొన్నం సత్యనారాయణ చేతుల మీదు గా భాదితులకు మొబైల్ లను అందజేయడమైనది. అనంతరం బాధితులు అధికారులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.బాధితుల వివరాలు

1) శైక్ ఉస్మాన్ బాబాపూర్ 2) ఒరగంటి ప్రదీప్ బడ భీంగల్
3) మానస ఆర్మూర్ 4) నిఖిల్ కుప్కల్
5) లక్ష్మి భీమ్గల్ 6 ) అరుణ కుమారి మెట్పల్లి 7) రాజేందర్ భీమ్గల్

## కారును ఢీ కొన్న లారీ ఒకరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషమం...



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట రహదారి పెద్దారెడ్డి పెట్రోల్ పంపు క్రాసింగ్ రోడ్డు వద్ద శనివారం రాత్రి 8గంటల ప్రాంతంలో కారును లారీ ఢీకొట్టడంతో నాగిరెడ్డిపేట మండలంలోని రాఘవపల్లి తాండకు చెందిన పూల్ సింగ్ కుటుంబ సభ్యులతో వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. డ్రైవింగ్ చేస్తున్న పూల్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందగా అతని కుటుంబీకులు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారి పరిస్థితి విషమంగ ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రభుత్వ పాఠశాలలో వీడ్కోలు సమావేశం




**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చదువుల తల్లి సరస్వతీ మాత ప్రతిమను ప్రత్యేకంగా పూజించి దీపారాధనతో పదవ తర్గతి విద్యార్థులకు తొమ్మిదవ తర్గతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఎండి రహీమొద్దీన్, మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలి మెట్టు అని క్రమశిక్షణతో విద్యా విలువలను, మెలకువలను ఉపాధ్యాయుల నుంచి నేర్చుకోవాలని పది పాయింట్లతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, లక్ష సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.అలాగే తల్లిదండ్రుల ఆశాజ్యోతి విద్యార్థులేనని అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్య నాట్య సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణీయంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 28న చలో ఢిల్లీ : అధ్యక్షుడు ఏశమేని గణేష్




**చట్టం కోరుట్ల :** మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ 4వ మహాసభను జయప్రదం చేయాలన్నారు. శుక్రవారం రోజు మెట్పల్లిలోని పెయింటర్ సంఘం సభ్యులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కొత్త కమిటీ లో ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు ఏశమేణి గణేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ళరాంబాబు , సభ్యులుమాతంగి శ్రావణ్ లను ఘనంగా శల్వాలతో సన్మానించారు అనంతరం అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే నిబంధనలు ఉన్నవి దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని, సభ్యులు నమోదు, సభ్యులకు గుర్తింపు కార్డులు, సభ్యత్వ రెన్యువల్స్, ప్రమాద, నష్టపరిహారంతో పాటు 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, వలస కార్మికులు దేశంలో ఎక్కడైనా గుర్తింపు కార్డులు వర్తించే విధంగా ఉండాలని సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని ఏఐసీబీసీడబ్ల్యూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మార్చి 28న పార్లమెంటు ముందు ధర్నా కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో తరలి రండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు ఎండి ఉస్మాన్ పెయింటర్ సంఘం సభ్యులు బట్టు ముత్తయ్య, గడ్డం రమేష్, దోమ్మాటి నర్సాగౌడ్, జనగం రమేష్, ఎండి హఫీస్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
ఆదివారం
02.03.2025



# చెడు నీ చెవిలో చెబితే రక్తం కారుతది రేవంత్ రెడ్డి.. యాది పెట్టుకో : కేటీఆర్

**చట్టం హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంచి మైకులో చెప్పాలి.. చెడు చెవిలో చెప్పాలని రేవంత్ రెడ్డి డైలాగులు కొడుతుండు.. అదే చెడు చెవిలో చెబితే రక్తం కారుతది.. యాది పెట్టుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో గాంధీ భవన్‌లో కాంగ్రెస్ మీటిగ్ జరిగింది. ఢిల్లీ నుంచి కొత్త ఇంచార్జీకి స్వాగతం పలుకుతూ సమావేశం పెట్టారు. మూడు ఆణిముత్యాల్లాంటి మాటలు చూశాను రేవంత్ రెడ్డి నోటి వెంట. రేవంత్ రెడ్డి సెలవిస్తూ మంచి మైకుల్లో చెప్పాలి.. చెడు చెవుల్లో చెప్పాలని సూచించిండు. మంచి మైకుల్లో చెప్పుదామంటే నువ్వు చేసిన మంచి పని లేదు. మైకుల్లో మంచి చెబుదామన్న కరెంట్ కట్ అయితుంది. చెడు చెవుల్లో చెప్పుదు మొదలుపెడితే హైడ్రా నుంచి మొదలుపెడితే ఆర్ఆర్ ట్యాక్స్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్, పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌజ్ గురించి చెబితే నీ చెవిలో రక్తం కారుతది రేవంత్ రెడ్డి... యాది పెట్టుకో. రేవంత్ రెడ్డి చాలా తెలివిగా చెప్పానని డైలాగులు కొడుతున్నాడు అని కేటీఆర్ విమర్శించారు.ఇక కొత్త ఇంచార్జి మీనాక్షి మాట్లాడుతూ.. రైల్వేస్టేషన్‌లో దిగగానే బ్యాగులు మోసేందుకు కొంతమంది కాంగ్రెస్ నేతలు ఉరికొచ్చారని. బ్యాగులు మోసి మీ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసుకోవద్దని చెప్పారట ఆమె. మీ పక్కన కూర్చొన్నడు బ్యాగులు మోసి మోసి గాడికి వచ్చిండు. అప్పుడు చంద్రబాబు బ్యాగులు మోసిండు.. ఇప్పుడు ఢిల్లీకి బ్యాగులు మోస్తుండు. ఆయనను పక్కన పెట్టుకుని బ్యాగులు మోయెుద్దంటే ఆ మేడంకు ఏం చెప్పాలి. మీనాక్షి వాస్తవాలు తెలుసుకోవాలని కోరుతున్నానని




కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటలు, కథలు చెప్పరాదు. ఆయన చేసి మంచి చెప్పుకుంటే వడిసిపోదట. ఈ పదిహేను కాలంలో వాట్సాప్‌లు, యూట్యూబ్‌లు చూస్తున్నారు. ఏ ఒక్క ఆడబిడ్డకు పలుకరించినా రేవంత్‌ను ఏకిపారేస్తున్నారు. తెలుగు భాషలో ఇన్ని తిట్లు ఉంటాయని ఇప్పుడిప్పుడే తెలుస్తుంది. ఏం తిట్లు అవి. రోషం ఉన్నోడు అయితే పాడుబడ్డ బావిలో దూకి చస్తుండే. రేవంత్ రెడ్డి కాబట్టి బ్రహ్మాండంగా బతికేస్తుండు. ఇంకా మంచి చేసిన అని డైలాగులు కొడుతుండు అని కేటీఆర్ మండిపడ్డారు.

## పంజాగుట్టలోని ఓ హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం



**చట్టం హైదరాబాద్:** పంజాగుట్టలోని ఓ హటల్‌లో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షాన్‌బాగ్ హోటల్‌లోని ఐదో అంతస్తులో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దీంతో భయంతో హోటల్‌లో ఉన్నవారు భయంతో బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఆస్తి నష్టం భారీగా సంభవించింది. మంటల్లో ఎవరైనా చిక్కుకున్నారా..? అనే దానిపై స్పష్టత లేదు. ఇక అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పెళ్లి పత్రికలపై పుట్టిన తేదీలు తప్పనిసరి.. బాల్య వివాహాలపై కఠిన చర్యలు




**చట్టం జైపూర్:** బాల్య వివాహాలను నివారించడానికి రాజస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. పెళ్లి పత్రికలపై వధూవరుల పుట్టిన తేదీలు తప్పనిసరి అని పేర్కొంది. బాల్య వివాహాలపై నిఘా పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. రాజస్థాన్‌లో చాలా ఏళ్లుగా అక్షయ తృతీయ (అఖా తీజ్), పీపాల్ పూర్ణిమ పండుగల సందర్భాల్లో బాల్య వివాహాలు జరుగుతాయి. కాగా, ఈ పండుగల దృష్ట్యా రాజస్థాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బాల్య వివాహాలను నిరోధించేందుకు చర్యలు చేపట్టింది. వధూవరుల వయస్సు రుజువును వారి కుటుంబాల నుంచి పొందాలని, పెళ్లి ఆహ్వాన కార్డుపై ఇద్దరి పుట్టిన తేదీలు ముద్రించాలని ప్రింటింగ్ ప్రెస్‌లను ఆదేశించింది. అలాగే పెళ్లి తంతులో కీలకమైన పురోహితులు, టెంట్ హౌస్‌లు, బ్యాండ్ మేళాలు, క్యాటర్లు, రవాణాదారులు వంటి అన్ని వర్గాలను అధికారులను సంప్రదించాలని పేర్కొంది.మరోవైపు బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయాలని, బాల్య వివాహ నిషేధ చట్టంపై అన్ని వర్గాలను చైతన్యం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, డిప్యూటీ కమిషనర్లు, పోలీస్ అధికారులు ఈ సీజన్‌లో మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. బాల్య వివాహాలను నివారించడానికి ప్రభుత్వ యంత్రాంగాలను చురుకుగా ఉంచాలని సూచించింది. రాజస్థాన్ హోం శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్ ఈ మేరకు వివరణాత్మక ఆదేశాలు జారీ చేశారు.

## ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టుల మృతి.. మృతుల్లో మహిళా నక్సలైట్!



**చట్టం కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చి 1:** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు సమాచారం అందడంతో కోబ్రా, డీఆర్జీ, జిల్లా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో తారసపడ్డ మావోయిస్టులు భద్రతాబలగాలపై కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన సుమారు 500 మందితో కూడిన భద్రతా దళాలు నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టాయి.మావోయిస్టుల కాల్పులతో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య నాలుగు విడతలుగా కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గంలో పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు వారికి సంబంధించిన మారణాయుధాలు, ఇతర వస్తు, సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నట్లు సమాచారం. భద్రత దళాలు ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపులు చేపడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

## బరితెగించిన యూట్యూబర్..మరీ ఇంత దారుణమా..



**చట్టం అంబేద్కర్ కోనసీమ (అమలాపురం):** యూట్యూబ్ చానెల్ ఫ్యూస్ కోసం ఇటీవల యూట్యూబర్లు బరితెగిస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వారి చేష్టలతో రెచ్చిపోతున్నారు. పలు చిత్ర, విచిత్ర పోటీలు పెడుతూ ప్రజలను అవస్థలకు గురి చేస్తున్నారు. ఇటీవల యూ ట్యూబర్ల మాయలో ప్రజలు పడిపోతున్నారు. వారు చెప్పిందే నిజమని పొరపడుతున్నారు. మనీ హంట్ పేరుతో ఈ మధ్య కాలంలో ప్రజలను తప్పుదోవ పట్టించిన ఘటనలు చూసే ఉంటాం. గోల్డ్ హంట్ పేరిట సదరు యూట్యూబర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రజలను ముప్పుతిప్పలు పెట్టాడు.

**గోల్డ్ హంట్ పేరుతో పోటీ..**

వివరాల్లోకి వెళ్తే.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో యూట్యూబర్ చేసిన పనితో ప్రజలు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. భూమిలో వెండి, బంగారం, ఇయర్ పాడ్స్ దాచాను దొరికిన వాళ్లు తీసుకోండి అంటూ మందపాటి ఆదిత్య అనే యూట్యూబర్ ప్రాంక్ చేశాడు. ఫస్ట్ ప్రైజ్ కింద గోల్డ్, రెండో ప్రైస్ కింద వెండి ఉంగరం, మూడో ప్రైజ్ కింద ఇయర్ బర్డ్స్ ఇస్తానని నమ్మించాడు. శుక్రవారం ఆదిత్యను ఇన్‌స్టాలో ఫాలో అయిన వారికి గోల్డ్ హంట్ వీడియోను రీల్‌గా పెట్టాడు.ఈ వీడియో చూసిన తర్వాత ప్రజలు స్టేడియం వద్దకు పరుగులు తీశారు. అయితే వెండి, బంగారం, ఇయర్ పాడ్స్ కోసం 100 మందికి పైగా స్థానిక యువకులు స్టేడియంలో గోతులను తవ్వి వాటిని వెతకడం ప్రారంభించారు. స్టేడియాన్ని తవ్వుతున్న యువకులను స్టేడియం ఉద్యోగులు అడ్డుకున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు తెలవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే స్టేడియానికి చేరుకుని యూట్యూబర్ మందపాటి ఆదిత్య ఆట కట్టించారు. ఆయనపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. గోల్డ్ హంట్ కోసం స్టేడియంలో గోతులు తవ్వడంపై క్రీడాధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన యూట్యూబర్ మందపాటి ఆదిత్యపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రీడాధికారి కోరారు.

## కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి అండతో ఆగడాలు.. మహిళలపై కాంగ్రెస్ గూండాల దాడి



**చట్టం కొల్లాపూర్, మార్చి1 :** నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలంలో కాంగ్రెస్ పార్టీ గుండాల దాడిలో గాయపడ్డ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వారి కుటుంబ సభ్యులను శనివారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. దాడి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొల్లాపూర్ ప్రభుత్వ దవాఖానాలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించడంతోపాటు డాక్టర్లను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యుల సూచన మేరకు తీవ్రంగా గాయపడిన ఇద్దరు వ్యక్తులను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులకు భయపడకుండా, గుండె నిబ్బరం కోల్పోవద్దని, అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ గుండాల దాడిలో ధ్వంసమైన కారును కూడా బీరం హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక వారి కుటుంబ సభ్యులు, మహిళలపై అర్ధరాత్రి దాడి చేయడం పిరికి పందల చర్య అని బీరం హర్షవర్ధన్ రెడ్డి మీడియాకు చెప్పారు. గాయపడిన వారు చికిత్స కోసం కొల్లాపూర్ ప్రభుత్వ దవాఖానకు వస్తే పట్టపగలు కారు అడ్డం పెట్టి అంబేద్కర్ విగ్రహం సాక్షిగా గొడ్డళ్లు, ఇనుపరాడ్లతో దాడి చేసే చంపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ దాడి వెనుక ఎవరు ఉన్నారో అందరికీ తెలుసన్నారు. 'మీరు మా కార్యకర్తలపై రాళ్లతో దాడి చేస్తుంటే మేము రసగుల్లాలతో దాడి చేస్తామని అనుకోవద్దు' అని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.శుక్రవారం అర్ధరాత్రి దాడి జరిగిన వెంటనే కోడేరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా దాడి చేసిన వారికి పోలీసులు కొమ్ము కాస్తున్నారని బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వస్తే గేట్లు వేసిన ఘటన రాష్ట్రంలో కొల్లాపూర్‌లో మాత్రమే జరిగిందన్నారు. ఈ పరిణామాలు మంత్రి జూపల్లి దౌర్జన్యాలకు అద్దం పడుతుందన్నారు. ఎన్నికల తర్వాత రాజు కుటుంబానికి ఆర్థికంగా నష్టం కలిగించడంతో పాటు కాంగ్రెస్ నాయకులు మూడోసారి దాడి చేశారన్నారు. మంత్రి జూపల్లి అండతోనే కొల్లాపూర్‌లో దాడులకు తెగబడ్డారని ఆరోపించారు.కొల్లాపూర్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ అండతో క్రైమ్ రేట్ పెరిగిందని, హోంశాఖ కూడా చూస్తున్న సీఎం.. కొల్లాపూర్‌లో జరుగుతున్న ఘటనలపై సమీక్షించాలని బీరం హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. 70 ఏండ్ల మహిళలపైనా దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ సాక్షిగా జరిగిన దాడి దృశ్యాలను, అక్కడ రికార్డైన సీసీటీవీ ఫుటేజ్‌లను టాపరింగ్ చేయకుండా బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేకపోతే పోలీస్ స్టేషన్ ముందర ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## రేపట్నుంచే రంజాన్ మాసం ప్రారంభం.. ముస్లిం సోదరులకు కేసీఆర్ శుభాకాంక్షలు



**చట్టం ;**రేపట్నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభవుతున్న సందర్భంగా ముస్లిం సోదరులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, జీవిత పరమార్థాన్ని ఎరుకపరిచి, క్రమశిక్షణను పెంపొదిస్తామని అన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ జన జీవనం దర్పణంగా నిలుస్తుందని కేసీఆర్ అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పలు కార్యక్రమాల ద్వారా, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణకు మనం దేశానికే ఆదర్శంగా నిలిచామని, అదే వారసత్వాన్ని కొనసాగించాలని తెలిపారు.

## యూపీఐ 3.0 కొత్త ఫీచర్లు ఇవేనా





**ఇంటర్నెట్ డెస్క్:** భారత్‌లో యూపీఐ ఓ విప్లవం అని చెప్పక తప్పదు. చిల్లర కోసం అవస్థపడే రోజుల నుంచి రూ.1 కూడా మొబైల్ ద్వారా చెల్లించే అవకాశం భారతీయులకు దక్కింది. దీంతో, ప్రస్తుతం ఎక్కడ చూసినా యూపీఐ చెల్లింపులు సర్వసాధారణం అయిపోయాయి. యూపీఐ, యూపీఐ 2.0తో చూసిన భారతీయులకు యూపీఐ 3.0 అందించేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే యూపీఐ 2.0తో డిజిటల్ చెల్లింపులు సులభతంగా మారిన విషయం తెలిసిందే. ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్లు, ఇన్‌వాయిస్ వెరిఫికేషన్లు, ఆటోపే వంటి ఎన్నో ఆధునాతన ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయి. ఇంతకు మించిన అద్భుత సౌకర్యాలు యూపీఐ 3.0తో అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు

**యూపీఐ 3.0 ఫీచర్స్..**

దేశంలో యూపీఐ చెల్లింపులు మరింతగా విస్తరించడానికి ప్రధాన అడ్డంకి.. ఇంటర్నెట్ కనెక్టివిటీ లేకపోవడమే. అయితే, యూపీఐ 3.0తో నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ (ఎన్ఎఫ్‌సీ) లేదా బ్లూటూత్ ఆధారిత చెల్లింపులు అందుబాటులోకి వస్తాయట. ఈ సౌకర్యంతో ఇంటర్నెట్ సదుపాయం లేని గ్రామీణ ప్రాంతాల్లో కూడా సులువుగా చెల్లింపులు చేయెుచ్చని చెబుతున్నారు.ఇతర దేశాల్లో కూడా యూపీఐని విస్తరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున కసరత్తు చేస్తోంది. యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఇప్పటికే యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చేశాయి. అయితే, యూపీఐ 3.0తో అంతర్జాతీయంగా నగదు బదిలీ, వ్యాపార చెల్లింపులు కూడా సాధ్యమవుతాయట. కరెన్సీ మార్పిడి తలనొప్పులు లేకుండానే ఈ చెల్లింపులు పూర్తి చేసుకునే ఛాన్స్ ఉంటుందట.క్రెడిట్ కార్డులు, ప్రీ అప్రూవ్డ్ లోన్‌స్‌ను యూపీఐతో అనుసంధానం చేయడంపై ఇప్పటికే ఆర్‌బీఐ కొన్ని సంకేతాలు ఇచ్చింది. ఇది అందుబాటులోకి వస్తే సంప్రదాయిక బ్యాంకింగ్ సేవలతో సంబంధం లేకుండానే రుణ లభ్యత పెరుగుతుందని తెలుస్తోంది. యూపీఐ ద్వారా నేరుగా స్వల్ప మొత్తాల్లో రుణాలు తీసుకునే అవకాశం లభిస్తుందని సమాచారం.

## మసకబారుతున్న జోగులాంబ ఆలయ ప్రతిష్ఠ.. ఇంతకీ ఏమైందంటే..



**చట్టం జోగులాంబ గద్వాల :** దేశంలో ప్రసిద్ధిగాంచిన శక్తి పీఠాలలో ఒకటైన అలంపూర్ జోగులాంబ మాత ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారంటూ ఆలయ ఈవో, ప్రధాన అర్చకునిపై పలువురు ఫిర్యాదులు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆలయ భూముల అన్యాక్రాంతం, భక్తుల నుంచి వచ్చే కానుకలు, నగదును మాయం చేస్తున్నారని గత కొన్ని నెలలుగా జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు అందాయి.

**ఆలయ ఈవో బాగోతం ఇదీ..**

ఆలయ ఈవో పురేందర్ అలంపూర్ జోగులాంబ ఆలయంతో పాటు, గద్వాల జమ్మలమ్మ ఆలయ ఈవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ ఆదాయానికి సంబంధించి ఆడిట్ నిర్వహించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. భక్తుల నుండి వచ్చే కానుకలు, నగదు లెక్క పత్రం లేకుండా తీసుకొని, మౌలిక సదుపాయాలు కల్పించకుండా దోపిడీలకు పాల్పడుతున్నారని ఎన్ఎస్‌యూఐ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ రాష్ట్ర విజిలెన్స్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారి పేర్కొన్నారు.

**ప్రధాన పూజారి కథ ఇదీ..**

ఆ మధ్య కర్నూల్‌లో తన భార్యాపిల్లలతో సినిమాకు వెళ్లిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు సంబంధించిన ఫోటోలను ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ ఫోటోలు తీయడం.. అందుకు ఎమ్మెల్యే అభ్యంతరం చెప్పడం.. ఇరువురి మధ్య పెద్ద ఎత్తున జరిగిన వాదన రెండు తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే విజయుడు ఆనంద్ శర్మపై కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడంతో పాటు.. దేవదాయ శాఖ రాష్ట్ర, జిల్లా అధికారులకు, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు, అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు విచారణ కూడా జరిగినట్లు సమాచారం. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆనంద్ శర్మపై చర్యలు తీసుకోవాలని ఇటీవల పలువురు అర్చకులు రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఆనంద్ శర్మపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదికలను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలుస్తోంది. మొత్తంపై జోగులాంబ మాత ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## జీపీల్లో నిరుపయోగంగా టీఫైబర్ సేవలు... పరికరాలు ఉన్నా ఇంటర్నెట్ సౌకర్యం సున్నా!




**చట్టం మెదక్, మార్చి 1 :** మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా ఇంటర్నెట్ సేవలు చాలా అవసరం. ఇప్పటికే మెదక్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టరేట్‌లోని ఆయా శాఖల్లో ఈఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ప్రతి శాఖలో ఈ ఆఫీస్ కార్యక్రమం పకడ్బందీగా కొనసాగుతుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలతో పాటు ప్రతి పనికి సాంకేతికతతో ముడిపడి ఉంది. ఇదిలావుండగా గత ప్రభుత్వం 2017లో ప్రతి గ్రామ పంచాయతీలో ఈపాలన, ఇంటింటికీ తక్కువ ధరకే ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో టీఫైబర్ సేవలకు శ్రీకారం చుట్టింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీఫైబర్ సేవలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో చిన్న చిన్న పనులకు కూడా మండల కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పంచాయతీల్లో టీఫైబర్ సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని టీటీడీ చైర్మన్ లేఖ



**చట్టం తిరుమల :** తిరుమల ఆలయంలోపై విమానాల ప్రయాణంపై ఆంక్షలపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి లేఖ రాశారు.ఆలయ పవిత్రత, ఆగమ శాస్త్రం దృష్ట్యా తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని కోరారు.చిన్న విమానాలు, హెలికాప్టర్ల వల్ల ఆలయ పవిత్ర వాతావరణానికి భంగం వాటిల్లుతుందని పేర్కొన్నారు. నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటిస్తే ఆలయ వారసత్వ రక్షణకు కీలక అడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీటీడీ చైర్మన్ లేఖపై కేంద్ర మంత్రి రామ్మోహన్ సానుకూలంగా స్పందించారు.

## ఏపీలో పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**చట్టం అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలుశనివారం నుంచి పకడ్బందీగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల పరీక్షలు జరుగగా తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణకుగాను రాష్ట్రవాప్తంగా ఉన్నత విద్యాశాఖ 1,500 పరీక్షా కేంద్రాలను నెలకొల్పింది. ఈ పరీక్షలకు 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వెల్లడించారు.ఈ పరీక్షలకు నిమిషం నిబంధనను అమలు చేశారు. ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించ వద్దని ఆదేశాలను పరీక్ష కేంద్రాల అధికారులు అమలు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలకు నో మొబైల్ జోన్‌గా ప్రకటించారు.ఇంటర్ పరీక్షలు ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు తమ బెస్ట్ ఇవ్వాలన్నారు. ఫోకస్ చెదరకుండా చూసుకోవాలన్నారు. తమ ప్రతిభ మీద తాము నమ్మకం ఉంచాలని సూచించారు. పరీక్షల్లో అనవసర ఒత్తిడికి గురికావొద్దని కోరారు.

## పూర్ణాహుతితో ముగిసిన కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు



**చట్టం కీసర, మార్చి 1 :** కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయి. గత నెల ఫిబ్రవరి 24వ తేదీన ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. కీసరగుట్టలోని యాగశాలలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు కావడంతో గర్భాలయంలో శ్రీ మూలవిరాట్ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు.జాతర ముగింపు వేడుకల్లో భాగంగా వేదపండితులు అంతా కలిసి పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఆలయ ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు నల్లా మధుసుధన్‌రెడ్డి, కౌకుట్ల కృష్ణారెడ్డి, పోశబోయిన రాజుయాదవ్, రెడ్డబోయిన ప్రవీన్‌కుమార్, మెురుగు ముత్యాలు, దుర్గాప్రసాద్‌గౌడ్, అమరేందర్, కందాడి అంజిరెడ్డి, సగ్గు అనిత, రాపోలు శంకరయ్య, జూపల్లి సాయిలు, పాముకుంట్ల ప్రభాకర్, వంశపారంపర్య ధర్మకర్తలు రమేశ్‌శర్మ, టి. వెంకటేశ్, నాగలింగంశర్మలతో పాటు కీసరగుట్ట వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# మాల్ ప్రాక్టీస్ కి పాల్పడితే కఠిన చర్యలు..

- **జిల్లా కలెక్టర్..**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 38 కేంద్రాల్లో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 8743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9726 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సూపరింటెండెంట్ రూంలో సీసీ టీవీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏరోజు కారోజు ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తుతో తీసుకరావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటీలు పక్క మండలం నుంచి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖాధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా చూడాలి..

- **ఏ ఎస్పీ ,మున్సిపల్ కమిషనర్ కు వినతి..**
- **బిజెపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మమ్మద్ నేహల్...**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** రంజాన్ మాసంలో మసీదుల వద్ద అని సౌకర్యాలు కల్పించాలని బిజెపి పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు నేహల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నేహాల్ మాట్లాడతూ ఆదివారం నుండి రంజాన్ నెల ప్రారంభం కావడం జరుగుతుందని, రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. మసీదుల వద్ద భద్రత ఉంచాలని ఏఎస్పి చైతన్య రెడ్డికి వినతి పత్రం అందజేయడం తో ఇద్దరు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్, 22 వ వార్డు ఇన్చార్జి మహమ్మద్ మేరాజ్, సయ్యద్ ముజఫర్, షకీలొద్దీన్ పాల్గొన్నారు.

# అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పది



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పనైనదని. గురువు గూగుల్ కంటే గొప్పవాడు అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సైకాలజిస్టు తిరునగరి శ్రీహరి అన్నారు. ఉపాధ్యాయుడు సమాజానికి హృదయం వంటి వాడు అని, ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడు అద్భుతమైన పిల్లలను తయారు చేయగలడు అని ఆయన పేర్కొన్నారు..జెసిఐ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిజామాబాదు నగరంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల(డైట్) లో ఛాత్రోపాధ్యాయులకు ఉపాధ్యాయ సాధికారత, ఉపాధ్యాయుడు మార్గనిర్దేశకుడు అనే అంశంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సైకాలజిస్టు తిరునగరి శ్రీహరి చాత్రోపాధ్యాయులకు బోధనలోని మెలకువలు, ఉపాధ్యాయులకు ఉండాల్సిన లక్షణాలు, విద్యార్థులపై బోధన ప్రభావం అనే అంశాలను తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయునికి అబ్దుల్ కలాం సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శ జీవితం ప్రేరణదాయక మని అన్నారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుకోవెల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ జిల్కర్ విజయానంద్, పూర్వాధ్యక్షులు చింతల గంగాదాస్, ప్రోగ్రామ్ చైర్మెన్ అంకం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘటన స్థలాన్ని సందర్శించిన కామారెడ్డి ఏఎస్పి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** అడవి జంతువుల బారి నుంచి పంట రక్షణ కోసం అమర్చిన విద్యుత్ తీగలకు ఓ గిరిజన మహిళ బలైంది. ఈ ఘటన మాచారెడ్డి మండలం లచ్చ పేట గ్రామ శివారులో చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాకు చెందిన లావుడ్యా పొరలి(50) అనే మహిళ పంట పొలం వద్ద విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. ఘటనా స్థలాన్ని కామారెడ్డి ఎస్పీ చైతన్య రెడ్డి, సిఐ రామన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ సందర్శించారు. మృతురాలు ఇంటి నుంచి లచ్చపేట శివారుకు ఎందుకు వెళ్లిందనే వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# 25 వ సారి రక్తదానం చేయడం అభినందనీయం..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న నర్సింగరావు (78) ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 25 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో డబ్బుతో కొనలేనిది,డబ్బుతో పొందలేనిది కేవలం రక్తం మాత్రమేనని,ఎంత డబ్బు ఉన్నా సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానానికి ముందుకు వస్తూ,ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

# బస్సు స్కూటీ ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

**చట్టం కామారెడ్డి ప్రతినిధి:**ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం కామారెడ్డి పిట్లం మార్గంలో చోటుచేసుకుంది. కామారెడ్డి నుంచి పిట్లం వెళ్తున్న బస్సు స్కూటి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని జీజీహెచ్కు తరలించారు. క్షతగాత్రుడి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యార్థి నూతన స్కూల్ క్యాబినెట్ నియామకం

- **సెయింట్ జూడ్స్ హై స్కూల్ పాఠశాలలో నిర్వహణ**
- **పాల్గొన్న స్కూల్ విద్యార్థిని విద్యార్థులు**
- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా పోలీస్ స్టేషన్ సీఐ**




చట్టం, వికారాబాద్ ప్రతినిధి :202526 విద్యా సంవత్సరానికి ఇన్వెస్టిట్యూర్ సెరేమోనీ డే వేడుకను ఎంతో ఉత్సాహంగా ఘనంగా శనివారం నాడు సెయింట్ జూడ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ పద్మ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర పాల్గొన్నారు. అతిథులుగా ఫాదర్ డెన్నిస్ భాస్కర్, టీ.రాజారెడ్డి ఇన్యాసమ్మ రిటైర్డ్ టీచర్స్ సెయింట్ జూడ్స్ వికారాబాద్. స్పెషల్ గెస్ట్ లుగా ఉషారాణి సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల వికారాబాద్, జేస్య జోసెఫ్ ఇంచార్జ్ బీఈడీ బీఈడీ సెయింట్ జూడ్స్ పాఠశాల వికారాబాద్. బి అన్నమ్మ, కరస్పాండెంట్, పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పద్మ ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. తర్వాత సాంప్రదాయపద్ధంగా దీప ప్రజ్వలనచేశారు. సెయింట్ జూడ్స్ పాఠశాలల్లో నియమితులైన ఇన్వెస్టిట్యూర్ సెరేమోనీ విద్యార్థి నాయక సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ గౌరవనీయమైన పాఠశాల విద్యార్థి నాయకులుగా ఇప్పుడు ఎదుర్కొంటున్న ముఖ్యమైన బాధ్యతలను ప్రిన్సిపల్ నొక్కి చెప్పారు. తర్వాత విద్యార్థులుగా గంభీరమైన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారికంగా ఆదర్శంగా నాయకత్వం వాయించడానికి తమను తాము కట్టుబడి ఉన్నామన్నారు. వారిపై ఉంచబడిన జవాబుదారితనం మరి ఆత్మవిశ్వాసాన్ని సూచిస్తూ కొత్త పాత్రలు మరియు బాధ్యతలు వైపు కవాతు చేస్తున్నప్పుడు సాషేస్, బ్యాడ్జీలు మరియు సంబంధిత జెండాలను వారికి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ పరిచయ ప్రయాణంలో వారికి వారి తల్లిదండ్రుల మద్దతు మరియు మార్గదర్శకత్వం ఎల్లప్పుడు ఉంటుందని విద్యార్థులకు గుర్తు చేశారు. పాఠశాల గాయక బృందం వారి సవ్యమైన స్వరాలు మరియు బాధితులను గుర్తు చేస్తూ మరింత గంభీరంగా మారాలని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పద్మ అన్నారు. ప్రేరణ అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేయగా దేశాన్ని గౌరవించడం దాని గురించి ఉద్వేగ భరితంగా మాట్లాడి తోటి విద్యార్థుల విధులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పీపుల్ లీడర్ గా అబ్దుల్ ఖాదర్, వైస్ స్కూల్ పీపుల్ లీడర్ గా ఎండి అర్మాన్, బాలికల స్పెషల్ లీడర్ బిఈ వాజస్ పిన్ గర్ల్స్ మహిళ వైస్ పీపుల్ లీడర్ గా ఏ. ప్రణవి బాయ్స్ గేమ్ కెప్టెన్ గా మహమ్మద్ జహంగీర్ బాయ్స్ గేమ్స్ వైస్ కెప్టెన్ గా ఏ. తేజస్,గర్ల్స్ గేమ్స్ కెప్టెన్ గా ఎం వైష్ణవి, వైస్ కెప్టెన్ గా పి.శ్రావణి,శామ్ రొక్ బాయ్స్ కెప్టెన్ గా కె.మనోజ్ గౌడ్ శ్యామ్ రొక్ గర్ల్స్ కెప్టెన్ గా బి. సాయి ప్రియ, డాఫొడిల్ బాయ్స్ కెప్టెన్ గా కే.సాయి వర్ధన్, డాఫొడిల్ గర్ల్స్ క్యాప్టెన్ గా మైరా ఫాతిమా, లోటస్ బాయ్ కెప్టెన్ గా పి సాయి చరణ్, లోటస్ గర్ల్స్ కెప్టెన్ గా ఎం ఎస్తేరు రాణి, రోజ్ బాయ్స్ కెప్టెన్ గా జి.తేజోనిది , రోజ్ గర్ల్స్ కెప్టెన్ గా పి అక్షిత, కల్చరల్ లీడర్ గా ఎం నికిత ఫెమిని, అసిస్టెంట్ కల్చరల్ లీడర్ గా ఏ సంజన. లిటరరీ లీడర్ గా కీర్తి. అసిస్టెంట్ లిటరరీ లీడర్ గా ర్. యోచన మైత్రి. డిస్ప్లే లీడర్ గా మరియా తహసీన్. డిస్ప్లేన్ లీడర్ 2 గా బి వర్ష లను స్కూల్ లీడర్లుగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర మాట్లాడుతూ కొత్తగా నియమితులైన నాయకులకు ప్రోత్సాకరమైన మాటలు చెప్పారు విద్యార్థి లక్ష్యాలను సాధించే జీవితాలను గడపాలని మరియు మీ ఆశయాలను సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. విద్యార్థి ఒక లక్ష్యంతో ఏదైనా కొనసాగిస్తే తప్పక నెరవేరుతుందని ఆయన వివరించారు. తన విద్యార్థి జీవితంలో ఉన్నప్పుడు పడ్డ కష్టాలను విద్యార్థుల ముందు ఉంచారు లక్ష్యసాధనతో ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులలో ఆశాభావాలని నింపారు విద్యార్థిగా ఉన్నప్పుడే కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని చదివితే మీ లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. విద్యార్థులుగా ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మంచి పాఠశాలను మంచి ఉపాధ్యాయులను ఎన్నుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు జీవితంలో సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధించవచ్చు అని శివచంద్ర అన్నారు. రాబోయే పరీక్షల్లో మంచి లక్ష్యసాధనతో సాధన చేసి పరీక్షలు రాసి మంచి మార్కులతో పాస్ అవ్వాలని ఆయన విద్యార్థులను కోరారు. మీ జీవితాలు మీ చేతులే ఉన్నాయి. బాగుపడాలన్నా మీరే పక్కదారి పట్టాలన్న మీరే కాబట్టి మంచి ఆలోచనతో మీరు జీవితాలను కొనసాగిస్తే మీ జీవితాలు ఇంకొకరికి ఆదర్శంగా ఉంటాయని ఆయన విద్యార్థులకు తెలిపారు. శ్రమ మీ సంకల్పం అయితే విజయం మీకు బానిసవుతుందని అన్నారు. కాబట్టి ఏదైనా సంకల్పంతో సాధించాలని పట్టుదల మీలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన కలిగిఉందాం..ప్రమాదాలు తగ్గిద్దాం



భారత దేశములో జరుగుచున్న మరణాలను అధ్యయనం చేసిన సంస్థ గణాంకాల ఆధారంగా చూస్తే మనదేశంలో జరుగు చున్న మరణాల్లో ప్రథమ స్థానంలో రోడ్డు ప్రమాదంలో మరణించడం ఉంది. 40 శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లజరిగితే అందులో అధిక వేగం వల్ల 66 శాతం మరణాలు జరుగుచున్నట్లు ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు అనేవి మానవ తప్పిదం వల్ల జరుగుచున్నందున ప్రజలందరికీ అవగాహన కల్పించడం వల్ల రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించే అవకాశం ఉంది.మన దేశంలో మోటారు వాహనాలు అధికంగా పెరగడం వల్ల రహదారి ప్రమాదాలు రోజురోజుకు అధికమవుచున్నాయి. వాహనాల సంఖ్య తో పాటు ప్రమాదాల సంఖ్య కూడా పెరగడం విచారకరం. నిత్యజీవితములో సులభంగా వెళ్ళడానికి, సౌకర్యవంతంగా వెళ్ళడానికి మరియు ప్రశాంతంగా వెళ్ళడానికి చిన్న వాహనాలు అవసరం. ప్రస్తుత పరిస్థితిని ఒక్కసారి గమనించినట్లయితే ప్రతి ఒక్క కుటుంబంలో కనీసం రెండు వాహనములు ఉన్నాయి. అందు వలన రహదారులపై పెరిగిన రద్దీకి తగు విధంగా రోడ్ల నిర్మాణం జరగడంలేదు. నేటి వేగవంతమైన సమాజంలో మానవ తప్పిదం వలన, సరియైన రహదారులు లేకపోవడం వలన, వాహనములు కండీషన్‌లో లేకపోవడం వలన, అతి వేగంగా వాహనములు నడపడం వలన, డ్రైవర్ల నిర్లక్ష్యము, రహదారి వినియోగదారుల బాధ్యతలేని ప్రవర్తన, రహదారి నియమాలను, సిగ్నల్‌స్‌ను పాటించకపోవడం, అవగాహన లోపం వంటి కారణముల వలన రహదారి ప్రమాదములు ఎక్కువగా జరుగుతున్నాయి.

రహదారి ప్రమాదాలు నివారణ ఎలా అని మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది.కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను కొంతవరకు తగ్గించిన వారం అవుతాము. వాహనాలు నడపడం అనేది ఒక వ్యక్తిగత అనుభవంగా కాక సామాజిక బాధ్యతగా వాహనము నడిపే వారందరూ గుర్తించాలి. రహదారి భద్రతా నియమాలను సక్రమంగా పాటించడము అతి ప్రధానమైన ప్రమాదాల నివారణకు ముఖ్యమైన మార్గం.కొన్ని సూచనలు, నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు. అతివేగం ప్రమాదకరం అని, ముందుగా బయలుదేరడం వల్ల నెమ్మదిగా వెళ్లిన క్షేమంగా గమ్యం చేరవచ్చని గుర్తించాలి.మద్యం సేవించి వాహనంనడుపకుండా చూసుకోవాలి.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవడం,కారు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా పెట్టకోవడం తప్పనిసరి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటారు వాహనాలు నడుపకుండా, ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలు నివారించ గలుగుతాము. రోడ్డుపై సంభాషిస్తూ ట్రాఫిక్‌కు అవరోధం కల్పించకుండా,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకుండా,వాహనం నడిపేటప్పుడు పక్కవారితో సంభాషించకుండా ఉండడం వల్ల కొన్ని ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. కదులుతున్న వాహనం ఎక్కడం కానీ, దిగడం కానీ చేయవద్దు. మోటారు సైకిల్‌పై ఇద్దరికి మించి ప్రయాణించడం ప్రమాదకరం అని గుర్తించాలి. సరియైన సంకేతం ఇవ్వకుండా ఎడమ వైపు లేదా కుడి వైపునకు వాహనాలను తిప్పవద్దు.రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు రోడ్డు మీద ప్రమాదాలకు డ్రైవర్ ఎంత కారకుడో పాదచారులు కూడా అంతే కారణమని గుర్తించి తగు జాగ్రత్తలతో నడవాలి. ముందు వెళ్ళే వాహన డ్రైవరు దారి ఇవ్వనిచో ఎడమ వైపు నుంచి దాటే ప్రయత్నం చేయవద్దు. తడిగా ఉన్న, ఆయిల్ పడి ఉన్న ఇసుక, దుమ్ము బురద ఉన్న రోడ్డుపై,రోడ్డు మరమ్మత్తులు జరుగుచున్నప్పుడు వేగంగా వెళ్లుట ప్రమాదకరం అని గుర్తించాలి. రోడ్డు నిబంధనలు, సూచనలు డ్రైవర్లకు మాత్రేమే కాదని,పాదాచారులు కూడా రోడ్డుకు ఇరువైపులా చూసీ వాహనములు రానప్పుడు, జీబ్రా లైన వద్ద రోడ్డును దాటాలి. రోడ్డుపై ఆటలాడటం, రోడ్డుపైకి అకస్మాత్తుగా రావడం ప్రమాదకరం. కాపలా లేని రైల్వే క్రాసింగ్ రెండు వైపులా చూసి ఏ రైలూ రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాతనే రైల్వే లైన్ దాటాలి. సరియైన కండీషన్ లేని వాహనాలు నడుపరాదు. నిర్ధారిత స్థలంలోనే వాహనాలను పార్క్ చేయాలి. రోడ్డుపై రాత్రి వేళల్లో వాహనాన్ని నిలిపి వుంచినపుడు పార్కింగ్ లైట్లు తప్పని సరిగా వేయాలి. ప్రతి వాహనానికి ముందు వెనక రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్స్ అంటించాలి. వాహనాలలో ఎక్కువ శబ్దముతో పాటాలు పెట్టకూడదు. వాహనం నడుపుచున్నప్పుడు రోడ్డుపై దృష్టి నిలుపాలి. అన్యమనస్కంగా ఉన్నప్పుడు లేదా నిద్రమత్తు కలిగినపుడు వాహనం నడపకూడదు. వాహనం మలుపు తిరుగుతున్నప్పుడు మరియు నిలుపుతున్నప్పుడు సరియైన సంకేతాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు నివరించ వచ్చు.ఇలా వాహనాల యజమానులు, డ్రైవర్లు రోడ్డు నిబంధనలను సక్రమంగా పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి తోడ్పడవలసిన భాధ్యత ఉంది.


ఎవరైనా కుడి వైపు నుంచి మాత్రమే ఓవర్‌టేక్ చేయాలన్నది నియమం. ఇది పాటించడం అందరికీ సౌఖ్యం.అలాగే రోడ్డు మీద పాదచారులు నడవటం కోసం ఏర్పా టు చేసిన క్రాసింగ్ దగ్గర వాహనాల స్పీడ్‌ను తగ్గించు కోవాలి.అలా కాకుండా ఎవరికివాళ్ళు దూసుకుపోతా మంటే పాదచారుల పరిస్థితి ఏమిటి అని ఆలోచించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.

కనుక కనీస నియమాలు పాటించడం మన బాధ్యత అని గుర్తించి, ముఖ్యంగా మీరు ట్రాఫిక్ రూల్స్‌ని పొటిస్తు మీ ప్రాణాలు కాపాడుకుంటూ ఇతరుల ప్రాణాలు కూడా కాపాడండి.వేగం కన్నా ప్రాణం మిన్న అని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గడప రఘుపతిరావు
రాష్ట్ర ఉత్తమఉపాధ్యాయ అవార్డు గ్రహీత.
9963499282
raghupatiraog@gmail.com

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ...

- **కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)**పారిశుధ్య పనులను నిరంతరంగాకొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్, నిజాంసాగర్ రోడ్ ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలో నిరంతర పారిశుధ్య పనులు నిర్వహించాలని, మురికి కాల్వల్లో ఉన్న చెత్తను తొలగించాలని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు, చెట్లకు ప్రతీ రోజూ నీటిని పోయాలని సూచించారు. అక్కడే ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు వాకర్స్ కలెక్టర్ ను కలిసి హౌసింగ్ బోర్డు కాలనీని సందర్శించాలని, మొక్కలకు అవసరమైన నీటి సరఫరాకు బోర్ ను మరమ్మతు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి..





**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)**విద్యార్థులు ఇష్టపడి చదవాలనిఎంఈఓ వెంకటేశం అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్లో ఆన్యువల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు గ్రేడింగ్ విధానం తొలగించడం జరిగిందని అన్నారు. అన్యువల్ ఎగ్జామ్స్ లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష జవాబు పత్రాలు లో బుక్ లెట్ విధానం అమలు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గాంధీ ఉపాధ్యాయ బృందం ఎంఈఓ ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్, ఉపాధ్యాయులు ప్రియదర్శిని, లక్ష్మణ్ బలవంతరావు, విద్యా, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ కాల్ తో రైతులను ఆదుకున్న ట్రాన్స్కో ఎస్ ఈ



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** ఆరుగాలం కష్టపడి పంట పండించుకునే రైతులకు రబ్బిలో ట్రాన్స్ఫార్మర్ పలు మార్లు కాలిపోవడం దాన్ని స్థాయి పెంచాలని అధికారులకు మొరపెట్టుకున్న, స్పందించకపోవడంతో చివరికి మాజీ జెడ్పిటిసి సాయంతో ఎస్ ఈ కి ఫోన్ కాల్ చేస్తే నాలుగు గంటల్లో100 కేవీ ట్రాన్స్ఫార్మర్ను అందించిన సంఘటన శనివారం రామారెడ్డి మండలం మోసంపూర్ గ్రామం లో చోటు చేసుకుంది. దీంతో ఆ అధికారికి ఆ గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.తమకు మీరే దేవుడని తమ కళ్ళముందే తమ పంటలు ఎండిపోతున్నాయని ఏం చేయలేకపోతున్నామన్నారు కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోషన్ పూర్ గ్రామంలో ఎస్ ఎస్ 3 ట్రాన్స్ఫార్మర్ గత ఏడాది నుంచి ఓవర్ లోడ్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ ట్రాన్స్ఫార్మర్ కింద 15 మంది రైతులు ఉండగా మోటార్లు చాలు చేస్తే ఫెస్ వైరు పోయి మరోపక్క ట్రాన్స్ఫార్మర్ పలుమార్లు కాలిపోయింది.దీంతో రైతులు 63 నుంచి 100కు పెంచాలని గత ఏడాది నుంచి మొరపెట్టుకున్న ఫలితం దక్కలేదు. దీంతో గత్యంతరం లేక ఎండిన పొలంకర్రలతో సదాశివ నగర్ ఉమ్మడి మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిశారు. ఎలాగైనా తమకు ట్రాన్స్ఫార్మర్ ఇప్పించి పంటలను కాపాడాలని మొరపెట్టుకున్నారు.దీంతో ఆయన ముందుగా రామారెడ్డి ఎ ఈ తో మాట్లాడారు. అయినా ఫలితం దక్కకపోవడంతో డి ఈ తో మాట్లాడారు. రైతుల బాధ తీర్చకపోవడంతో శనివారం రైతులు మళ్లీ కామారెడ్డి లో ఉన్న మాజీ జెడ్పిటిసి ని కలిశారు. దీంతో ఆయన ట్రాన్స్కో ఎస్ ఈ శ్రావణ్ కుమార్ కి ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడమే కాకుండా, ఎండిపోతున్న పొలాల ఫోటోలను కూడా పెట్టారు .దీంతో స్పందించిన ఎస్సీ ఇలాంటి సమస్యను తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అధికారులపై మండిపడి నాలుగు గంటల్లో ప్రభుత్వ వాహనంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ను మోశంపూర్ కు పంపి రైతులను ఆదుకోవడంతో రైతుల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎండిపోతున్న తమ పంటలను మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ట్రాన్స్కో ఎస్ ఈ శ్రావణ్ కుమార్ ప్రాణం పోశారని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతుల సమస్యలపై కిందిస్థాయి అధికారులు స్పందించి పనిచేస్తే ఇలాంటి ఇబ్బందులు రావని రైతులన్నారు. దీంతో వెంటనే ట్రాన్స్ఫార్మర్లు చూసిన రైతులు ఆనందాన్ని ఆపుకోలేక కామారెడ్డి లోని ట్రాన్స్కో కార్యాలయానికి మాజీ జెడ్పిటిసి ని తీసుకెళ్లి ఎస్ ఈ శ్రావణ్ కుమార్ కు శాలువాతో సన్మానించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com